UNIVERSAL
LIBRARY
OU_206023
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 792 M43A. Accession No. T 4374

Author [illegible]

Title [illegible] 1951.

This book should be returned on or before the date last marked below.

MADRAS GOVERNMENT ORIENTAL SERIES

Published under the authority
of the
Government of Madras

General Editor:
T. CHANDRASEKHARAN, M.A., L.T.
Curator, Government Oriental Manuscripts Library, Madras.

No. IX

అభినయదర్పణము

ABHINAYA DARPANAMU

OF

MATRUBHUTAYYAKAVI

EDITED BY

Sangithakalanidhi Sri T. V. SUBBA RAO, B.A., B.L.,

Chairman, Board of Studies in Music,

University of Madras.

Government Oriental Manuscripts Library, Madras.

1951

INTRODUCTION

The Government of Madras took up for consideration the question of publication of the various manuscripts in different languages on subjects like Philosophy, Medicine, Science, etc., early in May, 1948. Important Manuscripts Libraries in the Madras Presidency were requested to send a list of unpublished manuscripts with them for favour of being considered by the Government for publication. The Honorary Secretary of the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore, alone complied with this request. This list as well as a similar list of unpublished manuscripts in the Government Oriental Manuscripts Library, Madras, were carefully examined and a tentative selection of manuscripts suitable for publication was made. The Government in their Memorandum No. 34913/48-10, Education, dated 4-4-1949, constituted an Expert Committee with the Curator of the Government Oriental Manuscripts Library, Madras, as the Secretary, for the final selection of manuscripts suitable for printing and for estimating the cost of publication

The following are the members of the Committee :—

1. Sri T. M. Narayanaswami Pillai, M A., B.L.
2. „ R. P. Sethu Pillai, B.A., B.L.
3. „ C. M. Ramachandra Chettiar, B A., B.L.
4. „ R. Krishnamoorthy, (Kalki).
5. Dr. N. Venkataramanayya, M.A., Ph.D.
6. Sri M. Ramanuja Rao Naidu, M.A.
7. „ V. Prabhakara Sastri.
8. „ N. Venkata Rao.
9. „ H. Sesha Ayyangar.
10. „ Masthi Venkatesa Ayengar.
11. „ M. Mariappa Bhat, M.A., L.T.
12. Dr. C. Achyuta Menon, B.A., Ph.D.
13. „ C. Kunhan Raja, M.A., D.Phil
14. „ A. Sankaran, M.A., Ph. D., L.T.
15. „ P. Rama Sastri.
16. „ S. K. Ramanatha Sastri.
17. Dr. M. Abdul Haq, M.A., D. Phil., (Oxon.)
18. Afzul-ul-Ulama Hakim Khader Ahamed.

19. Sri P. D. Joshi.
20. „ S. Gopalan, B.A., B.L.
21. „ T. Chandrasekharan, M.A., L.T.

With the exception of Sri Masthi Venkatesa Iyengar, Dr. C. Kunhan Raja, the above members continued to be members of the Expert Committee for 1950-51 also to which the following gentlemen were included in Govt. Memo. No. 7297-E/50-3. Edn., dated 19-5-1950 and Govt. Memo. No. 15875-E/50-4. Edn., dated 7-9-1950.

1. Dr. A. Chidambaranath Chettiar, M.A, Ph. D.
2. Sri S. Govindarajulu, B.A., B.L., LL.B., Bar-at-Law,
3. Capt. G. Srinivasamoorthy, B.A., B.L., M.B., & C.M.
4. Dr. Muhammed Hussain Nainar, M.A., Ph. D.,
5. Sri T. V. Subba Rao, B.A., B.L.,
6. Principal, College of Indian Medicine, Madras

The members of the Committee formed into Sub-Committees for the various languages, Sanskrit, Tamil, Telugu, Kannada, Malayalam, Mahrathi and Islamic Languages. They met during the month of May, 1949, at Madras and at Tanjore to examine the manuscripts and make a selection. The recommendations of the Committee were accepted by the Government and they have decided to call these publications as the "MADRAS GOVERNMENT ORIENTAL SERIES," and appointed the Curator, Government Oriental Manuscripts Library, Madras, as the General Editor of the publications.

The following manuscripts were taken up for publication during 1949—50

"A" From the Government Oriental Manuscripts Library, Madras

TAMIL

1. KAPPAL SATTIRAM.
2. ANUBHAVA VAIDYA MURAI.
3. ATTANAKOLAHALAM.
4. UPADESA KANDAM.
5. COLAN PURVA PATTAYAM.
6. KONGA DESA RAJAKKAL
7. SIVAJNANA DIPAM.

TELUGU

1. AUSADA YOGAMULU.
2. VAIDYA NIGHANTU.
3. DHANURVIDYA VILASAMU.
4. YOGA DARSANA VISAYAMU.
5. KHADGA LAKSANA SIROMANI.

SANSKRIT

1. VISANARAYANIYAM.
2. BHARGAVA NADIKA.
3. HARIHARACATURANGAM.
4. BRAHMASUTRAVRTTI MITAKSARA.
5. NYAYASIDDHANTA TATVAMRTAM.

MALAYALAM

1. GARBHA CIKITSA.
2. a. VASTULAKSANAM.
   b. SILPAVISAYAM
3. MAHASARAM.
4. KANAKKUSARAM.
5. KRIYAKRAMAM.
6. KANAKKUSARAM—BALAPRABODHAM.

KANNADA

1. LOKOPAKARA.
2. RATTAMATA.
3. ASVASASTRAM.
4. VIVIDHA VAIDYA VISHAYAGALU
5. SANGITARATNAKARA
6. SUPASASTRA.

ISLAMIC LANGUAGES

1. JAMIL—AL—ASHYA.
2. TIBB—E—FARIDI.
3. TAHQIQ—AL—BUHRAN.
4. SAFINAT—AL—NAJAT.

'B'' *From the Tanjore Maharaja Serfoji's Sarasvathi Mahal Library, Tanjore*

TAMIL

1. SARABENDRAVAIDYA MURAI. **(Diabetes).**
2. Do. **(Eyes).**
3. AGASTIYAR
4. KONKANARSARAKKU VAIPPU.
5. TIRUCHITRAMBALAKKOVAIYAR **with Padvurai.**
6. KALACAKRAM.
7. TALASAMUDRAM.

8. BHARATANATYAM.
9. a. PANDIKELI VILASAM NATAKAM.
   b. PURURAVA CAKRAVARTI NATAKAM.
   c. MADANA SUNDARA VILASA NATAKAM.
   d. PERCY MACQUEEN'S COLLECTION in the Madras University Library on Folklore.
10. RAMAYAN AMMANAI.
11. TAMIL, PADALKAL including Pattinattar Venba and Vannankal.

TELUGU

1. KAMANDAKANITISARAMU.
2. TALADASAPRANAPRADIPIKA.
3. a. RAGHUNATHA NAYAKA ABHYUDAYAMU.
   b. RAJAGOPALA VILASAMU
4. RAMAYANAMU by Katta Varadaraju.

MAHRATHI

1. NATYASASTRA SANGRHA.
2. a. BOOK OF KNOWLEDGE.
   b. FOLK SONGS.
   c. DORA DARUN VENI PADDHATI
   d ASVASA CATULA DUMANI.
3. a. PRATAPASIMHENDRA VIJAYA PRABANDHA.
   b. SARABHENDRA THIRTHAVALI
   c. LAVANI.
4. DEVENDRA KURAVANJI
5. BHAKTA VILASA.
6. SLOKA BADDHA RAMAYANA.

SANSKRIT

1. ASVASASTRA with Tricolour illustrations.
2. RAJAMRGANKA.
3. CIKITSAMRTASAGARA.
4. AYURVEDAMAHODADHI.
5. GITA GOVINDA ABHINAYA.
6. a. COLACAMPU.
   b. SAHENDRA VILASA.
7. DHARMAKUTAM—Sundara Kanda.
8. JATAKASARA.
9. VISNUTATTVANIRNAYA VYAKHYA
10. SANGITA DARPANA
11. BIJAPALLAVA

During 1950, only the Sub-Committees for Tamil, Telugu and Kannada met in the month of July 1950 at Madras. The following books were taken up for publication in the various languages in 1950-51.

TAMIL

1.	DAKSHINAMURTHY-VAIDYA ATTAVANAI	Medicine
2.	VISVAMITRAVYAKHYA.	... „
3.	ANUBHAVAVAIDYAM.	... „

TELUGU

1.	SAIVACARASANGRAHAMU.	.. Philosophy
2.	AUSADAYOGAMULU.	... Medicine
3.	ABHINAYADARPANAMU.	... Dance

SANSKRIT

1.	AROGYACINTAMANI.	... Medicine
2.	TATVASARA with Ratnasarini.	...Philosophy
3.	SUTRARTHAMRTA LAHARI.	... „

MALAYALAM

1.	ASVACIKITSA.	... Medicine
2.	PALASARASAMUCCAYA.	... Astrology

KANNADA

1.	VAIDYA SARA SANGRAHA.	... Medicine

It is hoped that the publication of most of the important manuscripts will be completed within the next four years.

Some of the manuscripts taken up for publication are represented by single copies in the Library and consequently the mistakes that are found in them could not be corrected by comparing them with other copies. The editors have, however, tried their best to suggest correct readings. The wrong readings are given in round brackets and correct readings have been suggested in square brackets. When different readings are found, they have been given in the footnotes except in the case of a few books in which the correct readings have been given in the footnote or incorporated in the text itself.

The Government of Madras have to be thanked for financing the entire scheme of publication although there is a drive for economy in all the departments. My thanks are due to the members of the Expert Committee who spared no pains in selecting the manuscripts for publication.

I have also to thank the various editors, who are experts in their own field, for readily consenting to edit the manuscripts and see them through the Press. The various Presses that have co-operated in printing the manuscripts in the best manner possible also deserve my thanks for the patience exhibited by them in carrying out the corrections made in the proofs.

This edition is based on the paper manuscript preserved in the Government Oriental Manuscripts Library, Madras, described under D. No 2483. It is expected that this will prove to be a good addition to the Telugu Literature on the Science of Indian Dancing which is drawing the attention of the public

Messers T. L. Narasimha Rao B. Sc, and Vidvan M. Sarabhayya, Telugu Pandits of this library are to be thanked for their help in going through the proofs.

Govt. Oriental Manuscripts Library, Madras.

T. CHANDRASEKHARAN,
General Editor,
Madras Govt. Oriental Series.

FOREWORD

Telugu Treatises on Music are rare. Of them those in verse are rarer still. There is no doubt the present work supplies a serious want To write a work on lakshana in verse is no easy task. No author can afford not to employ a few needless words to suit the requirements of *yati* and *prasa*. This work is an illustration of such necessity, It cannot be deemed a defect in a work of grammer in poetic form. To conform to the rules of prosody, words and phrases have ,had to,suffer some distortion, particularly by the shortening or lengthening of vowels.

In this work an easy flow of verse is perceptible. At the outset the author remarks that he wrote the work at the command of Sri Vasudeva who appeared to him in dream It has three parts. The first contains invocation, the coming of Bnaratha sastra on earth, preliminaries of dance and characteristics of the dancer. In the second and third part are described the several hand poses, their significance and use. In Samskrta too there is a work known as "Ābhinayadarpana" purporting to be an extract from "Bharatarnava". Though the present work has much in common with the work in Samskrta, yet there are substantial differences in many places. It seems probable that both the works are based on a common original. The formal portions in the beginning of the present work and at the end of each part as well as the methodical treatment of the matter distinguish it as a fine *Prabandha* in contrast with the corresponding work in Samskrita.

The author of this work is Kavi Matrbhutayya. He belonged to kasyapa gotra. His father was Mrtyunjayarya and grandfather Tatanaraya. His family name was Lingamagunta. His guru was Yajnavalkyacharya. His birth was attributed to the grace of Lord Varada. He was highly proficient in Sahitya, Sangita and Bharata Sastra. He was an ardent admirer of Potana among the poets, whom he warmly praised. Like his prototype, he too dedicated his work not to man but to God. In his work he offers salutations first to Sun god and then to his Guru Yajnavalkyacharya. Deep must have been his devotion to his Guru whom he praised even before his chosen deity.

Matrubhutayya composd Kirtanas in honour of Kuntalamba. Some of them are current to this day. There are reasons to believe that the author and the composer are one and the same person, Kuntalamba is

the deity in Tirusirapalli next door to Sriranga (to the Lord whereof he dedicated his work. The author evidently lived in or near Sriranga.) His praise of Potana rather than the Andhra Kavita pitamaha may mean nothing more than that the latter had not attained celebrity in his time in his region.

It is most likely the author flourished during the era from the middle of the eighteenth to the middle of the nineteenth century particularly in view of the fact he composed Kirtanas which with padas had become popular since the days of Raghunatha Nayak. It is also known that a Kavimatrbhutayya was the author of Parijatapaharana written in the form of Yakshagana and that his patron was Partapasimha. There are many points of identity between the two authors; the only divergence is with reference to the gotra, occasioned perhaps by the mistake of the scribe. From the circumstance of the patronage of Pratapasimha it is clear the author of Parijatapaharana could not have lived in the 17th century. He is the same as the author of the present work. This is all the evidence available for fixing the age of the author.*

Abhinaya sastra was born of the Vedas. Brahma taught it first to the Gandharvas and the Apsaras. Through them it spread in the Devaloka. Then in Kailasa Siva taught it to Parvati who in turn made it known to the Rishis and the Rishis taught it to the women of Saurastra wherefrom it spread throughout the world.

The science of Abhinaya is the crown of Natya Sastra. Its charm has in the communicability of ideas by movements of the hand and parts of the body. This rare feature is akin to the art of sculpture. There is no doubt it is a signal achievement of the genius of India. The Andhra country in particular has reason to be greatful to the author who was embodied the beauties of it in his Prabandha. The work is small in volume but high in merit. The authorities of the Oriental Manuscript Library, Madras deserve our thanks for rescuing this work from oblivion and bringing it to light.

Madras,
12—1—1951

T. V. SUBBA RAO.

*Sinee writing the Foreward in Telugu, I had occassion to meet a descendant of the author and from his account including gift of lands and houses made to the author by Pratapasimha, it also follows that the author should have lived during later part of the eighteenth century and the earlier part of the ninteenth century.

—— తొలిపలుకు ——

ఆంధ్రభాషయందు సంగీతలక్షణగ్రంథములు చాలయరుదు. అందును ఛందోబద్ధములైన పద్యకావ్యములుగా వెలువడినవి చాలవఱకు లేవనియే చెప్పవగును. అట్టిలోపము నీ గ్రంథముదీర్చిన దనుటకు సందియములేదు. లక్షణగ్రంథములు ఛందోబద్ధములుగా రచించుట యెంతటివారికిని జాలఁ గష్టసాధ్యము. ఎట్టికవులకైనను లక్షణము ఛందోరూపమునఁ బొందుపఱుపవలసివచ్చినప్పుడు వ్యర్థ పదముల ననేకముల యతిప్రాసాదులకై యుపయోగించుకొనకతప్పదు. అదియే యీగ్రంథరచన యందును జాలవఱకు సాగినది. అట్టిది లక్షణగ్రంథములయందొక దోషముగానెంచి యాక్షేపింప వీలుపడదు. ఇదిగాక 'అపిమాషం మషంకుర్యా చ్ఛన్దోభఙ్గం న కారయే' త్తనురీతిని గొన్నిపట్ల నీకవి ఛందోయతిప్రాసములకై కొన్నిపదములనైతము తాఱుమాఱుచేయక తప్పినదికాదు. అవియే 'ఊర్ధ్వాధోముఖము, పంచశతకోటియోజనము, వరహావతారము' మొదలగునవి. ఈతని కవనమందుఁ జక్కని ధారాశుద్ధిగాననగును. ఈప్రబంధము స్వప్నమందుఁ దనకుసాక్షాత్కరించిన శ్రీవాసుదేవుని యాజ్ఞానుసారముగవిరచించినట్లు గ్రంథారంభమునఁ జెప్పియున్నాఁడు. ఇది మూఁడాశ్వాసములతోఁగూడిన ప్రబంధము. ఇందు మొదటి యాశ్వాసమునఁ బ్రార్థనాదికము, భూలోకమునకు భరతశాస్త్రమవతరించినవిధము, మునుముందు నాట్యమునకువలసిన రంగనటన పాత్రాదిలక్షణములు ప్రధానముగాఁ జెప్పఁబడినవి. ద్వితీయ తృతీయాశ్వాసములలో నభినయహస్తలక్షణములు, వాని వినియోగములు పేర్కొనఁబడినవి. 'అభినయదర్పణ' మను నీపేరితోనే సంస్కృతమునఁగూడ నొకగ్రంథముగలదు. ఇది భరతార్ణవమునుండి సంగ్రహింపఁబడినది. దీనిని మనప్రబంధము కొంతయనుసరించినను దానికిని దీనికిని బలుతావులలో భేదమునుజాలఁగలదు. దీనిని దానిని బరిశీలించిచూచిన నేదియోయొక మాతృకనురెండును నాధారముఁగాఁగొని కొన్నికొన్నిమార్పులతో భిన్నమార్గములయందు వెలువడినవని తోఁచెడిని. గ్రంథారంభమునందలి సుకవిస్తుతి స్వప్నవృత్తాంతాదులును, నాశ్వాసాంతమందలి వృత్తవ్యత్యాసాదులును, విషయవిన్యాసమందలి క్రమపరిపుష్టియును దీనినొక చక్కని ప్రబంధముగాఁజేసినవి సం. అభినయదర్పణమున నిట్టివేవియుఁగానరావు. ఈప్రబంధమును వ్రాసినకవి(కవి) మాతృభూతయ్య. కాశ్యపగోత్రుఁడు. ఇతని తండ్రి మృత్యుంజయార్యుఁడు. తాత నారనార్యుఁడు. ఇంటిపేరు లింగముగుంటవారు. యాజ్ఞవల్క్యాచార్యులితని గురుదేవులు. ఇతఁడు కరిరాజవరదుని వరముచే జనియించిన పరమభాగవతోత్తముఁడు. సంగీతసాహిత్య భరతశాస్త్రవిద్యాపారంగతుఁడు. కవులలోఁ బోతన భక్తుఁడగుటచేఁగాఁబోలు నీతనిమన్నన కెక్కువగా నాతఁడుపాత్రమాయెను. అతనివలెనే యీతఁడును తనగ్రంథము నరాంకితముచేయక శ్రీరంగధామునకే కృతియొసఁగినాఁడు. ఈతఁడందఱికంటెను మునుముందు సూర్యభగవానుని స్తుతించి గురుదేవులగు యాజ్ఞవల్క్యుల నుతించినాఁడు. ఇష్టదైవతము

కంటెను మునుముందు దన గురుపాదులఁ బ్రస్తుతించుటంబట్టి యీతని గురుభక్తి యనన్యాదృశమనిపించెడిని. మాతృభూతయ్యయను నాతఁడు కుంతలాంబపైఁ గొన్నికీర్తనల రచించెను. అవినేఁడు మనకుపలబ్ధములగుచున్నవి. పరిశోధింపనాతఁడు నీతఁడు నొకఁడేయనుటకుఁ గొన్నినిదర్శనములగపడును. కుంతలాంబ తిరుశిరపల్లియందలి పరమదైవము. శ్రీరంగమునకిది చాలసమీపప్రదేశము. శ్రీరంగధామునకే యీతఁడును దనగ్రంథము నంకితముచేసియున్నాఁడు. కావున నీకవి శ్రీరంగసమీపనివాసిగానోపును. ఇతఁడు బమ్మెరపోతన శ్రీనాథుల స్తుతించి. యాంధ్రకవిపితామహుల స్తుతింపమి యీతని కాలమునకంతగా వారు ప్రాచీనులుగామియే కారణమనిపించెడిని. ఇదిగాక, పదములు, కీర్తనలు మొదలగునవి రఘునాథరాయలకాలమునుండియే విస్తారముగాఁ బెంపొందియుండుటంజేసి, కీర్తనల రచియించిన యితఁడు పదునేడు పదునెన్మిది శతాబ్దులలోని వాఁడనిపించెడిని. కవి మాతృభూతయ్యయను నతఁడు పారిజాతాపహరణమును యక్షగానముగా వ్రాసినట్లును గలదు. ప్రతాపసింహుని దానాశ్రయించియున్నట్లాతఁడు చెప్పికొనియున్నాఁడు. ఈతని కాతనికిఁ జాలవిధములఁ బోలికలున్నవి. ఇతఁడు కాశ్యపగోత్రుండు. ఆతఁడు శాండిల్యగోత్రుఁడు. ఈవ్యత్యాసము మాత్రము గానవచ్చెడిని. అది వ్రాయసకాండ్రదోషమని యంగీకరించిననాఁడు ప్రతాపసింహునిబట్టి యీతని కాలము పదునేడవ శతాబ్దియనిప్రమాణముగానిరూపింపవచ్చును. ఈ కవికాలాదుల నింతకంటె నిర్ధారింప నవకాశములంతగాఁ గాన్పింపవు.

ఈ యభినయశాస్త్రము వేదములనుండి యవతరిల్లినది. దీనిని బ్రహ్మ గంధర్వులకు నప్సరస్త్రీలకుఁ బ్రప్రథమమున బోధించినాఁడు. వారిమూలమున దేవలోకమందంతటను నదివ్యాప్తిజెందినది. అటుతరువాతఁ గైలాసమున నొకప్పుడు పార్వతికి శివుఁడు దీనిని బోధింపగా నామె భూలోకమందలి ఋషులకు దీనినిదెల్పెను. వారు సౌరాష్ట్రదేశమునందలి స్త్రీలకు దీనినిగఱపిరి. ఇట్లుక్రమక్రమముగా భూలోకమున దేశదేశములకు నిదివ్యాపించినది.

ఈయభినయశాస్త్రము నాట్యశాస్త్రమునకెల్లఁ దలమానిక. కేవలము హస్తవిన్యాసాదుల మూలమున నెట్టిభావములనైనను హృదయగతములఁగాఁజేయుట దీనియందలియొకవిశిష్టత. ఇది యొకయసాధారణ శిల్పకలావిన్యాసము. ఇట్టిది భారతీయుల యసామాన్య ప్రతిభావిశేషములఁ జాటిచెప్పునొక శాస్త్రరాజమనుటకు సంశయింపఁబనిలేదు. ఈశాస్త్రగ్రంథమును దెనుఁగున నొకప్రబంధముగా నవతరింపఁజేసిన యీకవితల్లజునకుఁ గలకాలమాంధ్రలోకము కృతజ్ఞతముగాకతీఱదు. గ్రంథము చిన్నదియేయైనను దీనివలనిప్రయోజనము చాలగొప్పదియే! ఇట్టి గ్రంథరాజమును దాటియాకులలో జీర్ణముగానీయక యుద్ధరించిప్రచురించిన ప్రాచ్యభాండాగారమువారు మనకెంతయుఁ బ్రశంసాపాత్రులు.

స వ ర ణ లు

13 పొరట, 50 పద్యమున ‘చెలఁగునదిపాత్రయనఁజెల్లు “శ్రీనుతాంగ” అని సవరించుకొనవలయును.

39 పొరట, 20 పద్యమున ‘చెలఁగును వాసుదేవ భవ ‘సేవిత’ కస్తూరిరంగనాయకా !’ అని యుండవలయును.

అభినయదర్పణము

—★—

ఉ. శ్రీకర మై చెలంగుసరసీరుహమిత్త్రునిపాదపద్మముల్
సేకొని వందనంబులను జేసి ముదంబున యాజ్ఞవల్క్యులం
[1]బ్రాకట మొందఁగాను మఱి ప్రార్థనచేసి ముదంబు మీఱఁగా
నైకవిధాల నామహుని నారసి యోఁ బ్రణమిల్లి గొల్చెదన్. 1

ఉ. శ్రీ విలసిల్లుపార్వతికిఁ జెన్నుగఁ బుత్త్రుఁడుగా జనించి యా
భావజుభావ మై దనరి భక్తులపాలిటిపారిజాత మై
యీవగ నెల్లలోకముల నేలెడియాగణనాథు కెప్పుడున్
సేవ యొనర్చెదన్ మిగులఁ జిత్తములో నను బాయ కుండఁగన్. 2

చ. సరసిజనాభ ! దేవమునిసన్నుత ! మాధవ ! భక్తపోషణా !
పరమదయానిధీ ! పతితపావన ! పన్నగతల్ప ! కేశవా !
కరివరదాప్రమేయా ! భవఖండన ! యో జగదీశ ! కావవే
మురహరి ! వాసుదేవ ! యఘమోచన ! కస్తురిరంగనాయకా ! 3

ఉ. శారద ! నిన్ను గొల్చెదను సారెకు, నామన వాలకింపవే
నారదుఁ గన్నతల్లి ! కృప నాయెడ నుంచి వరంబు లియ్యవే
నీరజనేత్రి ! విద్యలకు నీవెగదా మఱివేల్పు ధాత్రిలోఁ
గూరిమి మీఱఁ గొల్చెదను, కోర్కెలొసంగు మదంబ ! వేడఁగన్. 4

క. ధరలోన రామచంద్రుని
చరితము గావ్యంబుగాను సల్పి జగంబుల్
వెరఁగందఁ జేయువానిని
నిరవుగ భజియింతు నేను నింపుగ ధాత్రిన్. 5

---

1. ప్రాకటము—అనునది- 'ప్రాకట్య' మనుటకు బదులుగా వాడఁబడినది.

క. సకలపురాణంబులు విలఁ
బ్రకటంబుగఁ జేసి, మిగుల భారత కథయున్
రకముగఁ దెల్పినమౌనికి
నిఁక నే వందన మొనర్తు నిం పలరంగన్. ౬

గీ. పరఁగ నలకాళిదాసుని బాణు నెలమి
దండిభవభూతిమాఘుల మెండుగాను
ధరను సజ్జను లగు వారి కరుణఁ గోరి
సరసనత్కవులను నేను సన్నుతింతు. 7

గీ. అవని భాగవతోత్తముఁ డనఁగఁ బరఁగు
పొంకము గఁ జాల బమ్మెర పోతరాజు
సారెది శ్రీనాథుఁ దిక్కనసోమయాజి
భాస్కరుని సన్నుతింతుచు బాగు మీఱ. 8

క. ఎలమి నిరక్షరకుక్షులఁ
బలుమఱు నే ధిక్కరించి ప్రాభవ మొప్పం
జెలు వొందఁ గృతియుఁ జెప్పెద
సలలితసత్కవులు సూచి సన్నుతి సలుపన్. 9

సీ. సరవి లింగమగుంట శంకరనారనా
ర్యునకుఁ బౌత్రుండ నయి దనరువాఁడ
ననువుగా మృత్యుంజయార్యపుత్రుండ నై
నిరతంబుఁ గీర్తిచే నెగడువాఁడఁ
బరమపావనుఁ డై నకరిరాజవరదుని
వరముచే జనియించి పరఁగువాఁడ
ననువుగఁ జెలు వొందుయాజ్ఞవల్క్యాచార్య
కరుణకుఁ బాత్ర మై మెఱయువాఁడ

గీ. నమరఁ గాశ్యపగోత్రజుఁ డై నవాఁడఁ
జేరి హరిదాసులకు సేవచేయువాఁడ
నవనిఁ గవి మాతృభూతనామాన్వితుఁడు గఁ
జెలఁగువాఁడను శ్రీహరిఁ గొలుచువాఁడ. 10

వ. అని యిట్లు కమలమిత్రుఁ డైనమార్తాండునికి వందనంబుగావించి, మదీయ కులాచార్యు లైనయాజ్ఞవల్క్యులకుఁ బ్రణమిల్లి, గణనాథునిం బూజించి, యిష్టదేవతాప్రార్థనంబు సేసి, భారతినిం బ్రణుతించి, యాదికవీంద్రు లైనవాల్మీకి వ్యాసాదిమునీంద్రులం బ్రస్తుతించి, వరకవికాళిదాసాదులన్ సన్నుతించి, యాంధ్ర కవిపితామహు లైన బమ్మెరపోతరాజ శ్రీనాథులం గొనియాడి, కుకవితిరస్కారంబునుం జేసి, మదీయవంశావలంబులన్ సన్నుతించి యొకానొకప్రబంధంబు రచియింపంబూని యున్నయవసరంబున, నొక్కనాఁడు మదీయస్వప్నంబున, 11

సీ. నీలమేఘమువంటినెమ్మేను గలవాఁడు
డం బైనపీతాంబరంబువాఁడు
నీరజారిని గేరునెమ్మోము గలవాఁడుఁ
గరమున శంఖచక్రములవాఁడుఁ
గస్తూరితిలకంబు నిస్తుల మీఱినవాఁడుఁ
గమలంబులను గెల్చుకనులవాఁడు
శ్రీవత్సకౌస్తుభాంచితవక్షుఁ డగువాఁడుఁ
బక్షివాహనుఁ డయి పరఁగువాఁడు

గీ. చెలఁగి యొకనాఁడు స్వప్నమం దెలమి వచ్చి,
మొనసి యభినయదర్పణం బనఁగ నిలను
ఘనప్రబంధము నొక్కటి గరిమ మీఱఁ
బూని రచియింపు మనుచును నానతిచ్చె. 12

సీ. శ్రీకరగుణహార! శ్రితజనమందార!
హరి! వాసుదేవ! మహానుభావ!
చారుమోహనగాత్ర! సన్మునిస్తుతిపాత్ర!
యినకోటిసంకాశ! యిందిరేశ!
గోవర్ధనోద్ధార! గోబృందపరివార!
భావనసంచార! భవవిదూర!
యరవిందలోచన! యఘభయమోచన!
పంకజాసననుత! భవ్యచరిత!

గీ. వరద ! యచ్యుత ! గోవింద ! హరి ! ముకుంద !
భక్తజనపోష ! మృదుభాష ! పరమపురుష !
సరసగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 13

—: షష్ఠ్యంతములు :—

క. కమలా వ్రతేజునకు నా
కమలాసనవందితునకుఁ గమలాపతికిం
గమలారివదనునకు మఱి
కమలజదళనేత్రునకును గరివరదునకున్. 14

క. కువలయదళనిభనేత్రుకుఁ
గువలయదళగాత్రునకును గుణశీలునకుం
గువలయపరిపాలునకును
గువలయనాథునకు మదనగోపాలునకున్. 15

క. హరిసురపరిపాలునకును
హరివైరితురంగునకును హరివదనునకున్
హరిధరునిమిత్రునకు నా
హరిరూపముఁ దాల్చినట్టిహరిరంగనికిన్. 16

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగ నాయొనర్పఁబూనినయభినయదర్పణం బను మహాప్రబంధంబునకు లక్ష్యలక్షణంబు లెట్టి వనిన, 17

గీ. ధరను విలసిల్లునభినయదర్పణంబు
గరిమ నిదె పద్యకావ్యంబు గా నొనర్తు
సరవి మీఱఁగఁ గరుణింపు, సన్నుతాంగ !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 18

సీ. చెలు వొంద గీతంబు చెన్ను మీఱఁగఁ బాడి
యర్థంబుఁ గరముల నమరఁ బట్టి
పరఁగఁ గన్నులయందు భావంబుఁ దగ నుంచి
పదములఁ దాళంబుఁ బరఁగఁ దీర్చి

హాస్తంబు పోడచూపునచట దృష్టియు నుంచి
మఱి దృష్టి గలచోట మనసు నిల్పి
మనసు నిల్పినయెడ నెనయు భావము నుంచి
భావంబుతో రసం బలరఁజేసి

గీ. యెలమి నివి యెల్ల నొక్కటై మెలఁగుచుండ
నటి దే సూడ నిలలోన నభినయంబు
నెనసి భరతజ్ఞు లిది మెత్తు రింపు మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 19

వ. ఇట్లు, ఋగ్యజుస్సామవేదంబులచేత బోధింపఁబడిననాట్యశాస్త్రంబు బ్రహ్మదేవుం డనుభరతజ్ఞునివలన గంధర్వులు నప్సరస్త్రీగణంబులు బోధింపఁబడినవార లైరి. వారలచేత దేవలోకంబున నీభరతశాస్త్రార్థంబు విశదమై గనఁబడుచుండె, నంత, 20

చ. సరగున నొక్కనాఁ డలరి శంభుఁడు మిక్కిలి ప్రేమతోడుతం
జెలువుగ నాట్యశాస్త్రమును జెన్నుగఁ బార్వతిదేవి కొప్పుగం
బలుమఱు బోధచేయుచును భావములన్ వివరించునంత, నా
నెలఁత ముదంబుఁ జెందె, మఱి నిక్కము, గస్తురిరంగనాయకా! 21

ఉ. అంతట, నార్య ధాత్రిఁ గలయామునిసంఘముతోడఁ బ్రేముడిన్
వింతగ నాట్యశాస్త్రమును వేమఱు భావము [1] వీడఁ దెల్పినన్,
సంతస మంది యామునులు సారెకు నార్యకు మ్రొక్కి వార ల
త్యంతవినోదయుక్తులయి రంబుజలోచన! రంగనాయకా! 22

గీ. నాట్యశాస్త్రంబు మునులు [2] సౌరాట్యదేశ
స్త్రీలకును దెల్ప, వారిచేఁ జెలువు మీఱి
సకలదేశంబులందెల్ల సాగె మహిని
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 23

---

1. వీడు = విశదమగు.

2. సౌరాట్యదేశము = సౌరాష్ట్రదేశము. సురాట్యము = దేవతలచేఁ దిరుగఁ దగినది. సురాట్యమే 'సౌరాట్యము'. ఈవ్యుత్పత్తితో 'సౌరాష్ట్రము'నే 'సౌరాట్యము'గాఁ గవి వ్యవహరించినట్లు గానవచ్చుచున్నది.

గీ. అలరునీనాట్యశాస్త్రంబు నరసి యజుఁడు
వెలయ మఱి దానిమహిమలు విశదముగను
దెలియఁ బల్కెను జగమెల్లఁ దేటపడఁగ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 24

సీ. తనరునీనాట్యశాస్త్ర మభ్యసించినఁ
బొలుపొంద సంపద లొప్పిదియుండుఁ
బరఁగను సౌఖ్యంబుఁ బ్రౌఢత్వమును జెంది
ధర నుదారంబుగా మెఱయుచుండుఁ
బలుమాఱు సత్కీర్తి వడసి సంతస మొంది
యెలమి సద్గుణముల వెలసియుండు
స్థిరధైర్యమునఁ జాలఁ జె న్నొంది మిగులను
జెలఁగి సుజ్ఞాని యై వెలుఁగుచుండు

గీ. ఖేదములు లేక నెమ్మది మోద మలర
నొసరి యేవేళ సద్గోష్ఠి నెనసియుండు
ననుచుఁ బల్కిన నాధాత ఘనత మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 25

గీ. నారదాదిమునీంద్రు లీ నాట్యశాస్త్ర
మందుఁ జిత్తంబులను నుంచి యద్భుతముగ
నెనసి యానందపరు లయి రింపు మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 26

సభాలక్షణము

గీ. తనరు సభ యనునలకల్పతరువునకును
శ్రుతులు శాఖలు, శాస్త్రముల్ సొరిది విరులు
చెలఁగు, విద్వాంసు లలతుమ్మెదలుగఁ బరఁగు,
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 27

సభాసప్తాంగలక్షణములు

గీ. కవులు విద్వాంసులును బట్లు గాయకు లితి
హాసహాస్యపురాణజ్ఞు లలరి యెలమి

వెలయు సభకును సప్తాంగములును నివియె
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 28

సభాపతిలక్షణము

సీ. శ్రీమంతుఁ డై చాలఁ జెన్నొందిధీరుఁ డై
వితరణశీలుఁ డై వెలయువాఁడు
గానవిద్య దెలిసి ఘనకీర్తిశాలి యై
సరససద్గుణములఁ బరఁగువాఁడు
నిరువొంద సత్కవిహృదయంబు లరయుచు
ధాత యై మిక్కిలి తనరువాఁడు
భావజ్ఞుఁ డనఁగను బరమదయాళుఁ డై
మఱియు సర్వజ్ఞుఁ డై మెఱయువాఁడు
గీ. నెలకు శృంగారలీలల మెలఁగువాఁడు
నెనసి సౌందర్యవంతుఁ డై దనరువాఁడు
నిల సభాపతి యనఁగను వెలయువాఁడు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 29

నాట్యప్రశంస

క. మెఱయుసభాపతిముందఱ
సరవిగ నాట్యంబు నవరసంబులఁ దోలఁకఁగ
మఱి సత్కవినన్నుతముగ
గరిమచు సలుపంగవలయుఁ గస్తురిరంగా ! 30

నాట్యవినియోగము

చ. ఇరవుగ నుత్సవాదులను నింపుగఁ బట్టము గట్టువేళలం
బరఁగ వివాహవేళ మఱి బాగుగ శోభనవేళలందునుఁ
మెఱయు గృహప్రవేశమున మేల్మిని బుత్రుఁడు గల్గువేళలఁ
సరవిగ నాట్యమున్ సలుప సంతస మొప్పును, రంగనాయకా ! 31

రంగపూజ

చ. చెలఁగుచు రంగపూజ మఱి సేయక దేవళమందు నైనఁ దాఁ
బలుమఱుఁ [1]బట్నమం దయినఁ బాటిగ నాట్యము లోలి సల్పుచో
నెలమిని నాస్థలంబులకు నెప్పుడు నగ్నినిరోధ మంచునున్
వెలయఁగ శాస్త్రముల్ వలుకు వేమఱుఁ గస్తురిరంగనాయకా! 32

రంగపూజా యంత్రలక్షణము

సీ. నాల్గుకోణంబులు నయ మొప్పఁగా వ్రాసి
మొనసి యానాలుగుమూలలందు
బాగుగా నాలుగుపద్మంబులును వ్రాసి
వశముగా నాలుగుదిశలయందుఁ
బ్రక్కకు రెండేసిపద్మంబులును గాను
జెలఁగ నెన్మిదిపద్మములను వ్రాసి
యందు మధ్యంబున ననువుగా వృత్తాలు
మఱి మూఁడు గుంపుగాఁ బరఁగ వ్రాసి

గీ. సొరిది వృత్తాలచుట్టును సొంపు మీఱ
వరుసఁ జతురంబుగా గీఁత వ్రాయఁగాను
జాలు నది రంగయంత్ర మై, మేలు దనరు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 33

రంగపూజాయంత్రాధిదేవతలు

సీ. పరగఁ దూర్పునను దిక్పాలకు లాగ్నేయ
మం దంగదేవత ల్పొందుగాను
యమదిశయందును నలరఁ ద్రిమూర్తులు
నైరృతియందు వినాయకుండు
వరుణభాగంబున మఱి షణ్ముఖుండును
వాయుదిక్కున క్షేత్రపాలకుండు
నుత్తరదిక్కున నొగి నాంది దేవతల్
సప్తమాతృకలు నీశానమునను

1. 'పట్నము' పట్టనశబ్దమున కేర్పడిన వికృతి.

గీ. జెలఁగి యధిదేవతలు గాను జెలువు మీఱి
యలచతుర్వింశదేవతల్ వెలసి మిగుల
నలరియుండుదు రీరంగయంత్రమునను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 34

రంగపూజాద్రవ్యములు

సీ. గణనాథునికి మంచిగరికె [1]సమర్పణ
శ్రీషణ్ముఖునకు [2]నక్షింత లొప్ప
నిల క్షేత్రపాలున కిం పొంద జాజులు
దిలలును నలనాంది దేవతలకు
నరవి మీఱంగను సప్తమాతృకలకుఁ
గూరిమి యగుజపాకుసుమములును
నరగఁ ద్రిమూర్త్యాదిసకలదేవతలకు
మల్లెలు మొల్లలు మంచివిరులు

గీ. నెనసి యీరీతి వారి కర్చన మొనర్చి
వెలయుఫలముల నైవేద్యములను సల్పి
వందనంబుల నొనరింపవలయుఁ జుమ్ము!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 35

భూమ్యుద్భవలక్షణము

సీ. నరవిగా నంబరశబ్దంబువలనను
వాయువు పుట్టెను వరుసగాను
నరగ నవ్వాయుసంస్పర్శంబువలనను
బోలు పొందఁ దేజంబు గలిగె నంతఁ
గూర్మిఁ [3]దేజస్సత్త్వగుణమువలనఁ జాల
నొప్పుగ నటు ధాత్రి యుద్భవించెఁ

1. ఈపదము, గణనాథునకు మంచి గరికె సమర్పణ; శ్రీషణ్ముఖునకు అక్షింతలు (ఒప్పుగ) సమర్పణ—అనురీతిని బ్రతివాక్యమునకు సంబంధించును.

2. 'అక్షతములు' అను శబ్దమునుండి యేర్పడిన వికృతి. (చూ: రుక్మాం. ౪,౯౯.)

3. 'ఆకాశాద్వాయుః, వాయోరగ్నిః, అగ్నేరాపః, అద్భ్యః పృథివీ' అని యుపనిషత్తు.

గీ. [1]పంచశతకోటియోజనపరిమిత మది
పరఁగ బంగారువర్ణ [2]మై పరిఘవిల్లు
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 36

భూమిలక్షణము

క. చెలఁగ సుభద్రయు భద్రక
తుల లేనటువంటిపూర్ణ ధూమ్ర యనంగా
నిల మఱి నాలుగువిధములు
గలిగియు శోభిల్లుచుండుఁ గస్తురిరంగా! 37

సుభద్రాభూమి లక్షణము

సీ. నయ మొప్ప ధాత్రియు నాల్గుకోణంబు లై
వైపుగా బంగారువర్ణ మమరి
ప్రియ మొందఁగ లకారబీజసంయుక్త మై
పరమేష్ఠి దేవ తై పరఁగుచుండు
సొంపున మఱి చరాచరములు ధరియించి
తగ సమస్తమున కాధార మగుచు
సలలితంబుగఁ బంచశతకోటియోజన
విస్తీర్ణముం గల్గి వేడ్క మీఱు
గీ. గరిమ నాధారశక్తిగాఁ గమఠ మమరి
యష్టదిగ్దంతులును బైని సలరఁగాను
బరఁగ శేషునిపైని సుభద్ర మెఱసె
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 38

భద్రకాభూమిలక్షణము

గీ. సరగ మఱి విష్ణుశక్తిచే శంఖవర్ణ
మొదవి నవరత్నమయముగా ముదము మీఱి

---

1. 'పంచాశత్కోటి' అనుటకు 'పంచశతకోటి' అనుట కవి ప్రమాదము.
2. ,, - కలిగి.

భద్రక యనెడియాధాత్రి పరఁగుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 39

పూర్ణాభూమిలక్షణము

గీ. వెలసి శంకరుశక్తిచే నలరి మిగుల
రక్తవర్ణంబునుఁ బహురత్నములును
గలిగి శోభిల్లి పూర్ణయుం జెలువు మీఱు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 40

ధూమ్రాభూమిలక్షణము

చ. పరఁగఁ ద్రిమూర్తిశక్తియును బచ్చనివర్ణముఁ గల్గి ధాత్రియున్
గరిమను నారికేళక్రముకంబులు వృక్షము లెల్లఁ బర్వఁగా
నిరవుగ భూసురోత్తములు నెల్లెడలన్ వసియింప మిక్కిలిం
బరఁగును ధూమ్ర యీవగను బాగుగఁ గస్తురిరంగనాయకా ! 41

తాళలక్షణము

గీ. అంబరంబున నలతకారంబు వుట్టె
ధారణిని నుద్భవించె ళకార మెలమిఁ
దనరి యీరెంటినుం గూడి దాళ మయ్యె
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 42

తకార ళకారములకు స్వరూపదేవతలు

క. పరఁగఁ దకారమె యీశుం
డరయ ళకారంబె శక్తి, యాశివశక్తుల్
పరఁగఁగ, వారలకూటమి
గరిమను దాళంబు నయ్యెఁ గస్తురిరంగా ! 43

తాళాధిదేవతలు

గీ. అలతకారంబునకు వేల్పు దపనుఁ డయ్యెఁ,
గోరి శశి దేవ తయ్యె ళకారమునకు,
నిలను దాళంబునకు వేల్పు లినుఁడు శశియు,
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 44

తాండవనృత్యలక్షణము

గీ. అలతకారంబె తాండవ మయ్యె మిగుల
మఱి శకారంబె నృత్య మై మహిని వెలసెఁ
దనర నీరెండుఁ గూడినఁ దాళ మయ్యె
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 45

నట్టువులక్షణము

సీ. సారజ్ఞుఁ డై నాట్యచర్యుఁడు నై నృత్య
శిక్షయందలి నేర్పు చెలఁగువాఁడు
సూళాదిసంకీర్ణ తాళాదుల నెఱింగి
భావజ్ఞుఁ డగుచును బరఁగువాఁడు
హ స్తభేదంబులు నలమండలాదులు
నంగరేఖలుఁ దెల్సి యలరువాఁడు
గాయకుఁ డై తాను ఘనకీ ర్తిశాలి యై
కాలనిర్ణయములు గలుగువాఁడు

గీ. మఱి నవరసములు నెఱింగి మెఱయువాఁడుఁ
బండితుం డన సుగుణి యై ప్రబలువాఁడు
ధరను నట్టువు గాఁ జెల్లుఁ దగవు గాను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 46

నట్టువున కంగదేవతలు

క. విను బాహుమూల వాణియు
ననువుగ నదె బాహుమధ్యమం దిందిర దా
నెనయుఁ గరాగ్రమునఁ గ్ మృడ,
ఘనవామకరంబునందుఁ గస్తురిరంగా! 47

క. మఱి బాహుమూల బ్రహ్మయు
హరువుగ నా బాహుమధ్యమందున హరియుం
బరఁగఁ గరాగ్రం బీశుఁడు,
గరిమను దక్షిణకరానఁ గస్తురిరంగా! 48

గాయకునిలక్షణము

క. ఎలమి స్వరజ్ఞానంబును
సరవి లయజ్ఞానమును సుశారీరంబున్
గలపండితుఁడై ధైర్యముఁ
గలవాఁ డగు గాయకుండు, కస్తురిరంగా! 49

పాత్రలక్షణము

సీ. సరసిజనేత్రియై సౌందర్యశాలియై
చెండ్లను గెల్చుపాలిండ్లతోను
సరవిగా రత్నభూషణములు ధరియించి
చిఱునవ్వు మోమునఁ జెలువు మీఱఁ
గాలనిర్ణయములు గలిగి భావ మెఱింగి
గానవృత్యములందు ఘనత మీఱ
నవరసచాతుర్యనయమును సంపద
దగువిలాసమును శాంతంబు గల్గి
గీ. కూర్మి దాక్షిణ్యమును గల్గి గుణము గల్గి
మెలఁత తొలకరిమెఱుపు నెమ్మేనితోడఁ
జెలఁగునది పాత్ర యనఁ జెల్లు, శ్రీసన్నుతాంగ!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 50

పాత్రదశప్రాణములు

చ. నిరతము రూపు రేఖలును నిల్కడ వేగముఁ గల్గి కాంతియుం
బరఁగఁగ దృష్టిభేదమును బాటయు వాగ్ఝరి గల్గిమిక్కిలిన్
అరుదుగ సంతసం బొదవి యంతట వేసట లేకయుండుటల్
[1]బరువిడి యీపదిం జెలికిఁ బ్రాణము, కస్తురి రంగనాయకా! 51

పాత్రాంగదేవతాలక్షణము

సీ. బ్రహ్మరంధ్రానకుఁ బరఁగ సదాశివుల్
ఫాలంబునకు క్షేత్రపాలకుండు

1 బరువిడి = లాఘవము.

సరవిఁ గంఠానకు శాస్త్రియునీశక్తి
మెలమి వక్షంబునం దీశ్వరుండుఁ
బరఁగఁగా కౌనందుఁ బరమేష్ఠి విష్ణువుఁ
గనుఁజూపులకును శృంగారరసము
నుదరంబునందును నొనరఁగా గణపతి
దగ నాభియందును దాం లము

గీ. వరుణ వాయువు లూరులవైపు గాను
దరుణి నెమ్మోమునందు సుధాకరుండు
నంగదేవత లివి పాత్రి కనువుగాను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 52

సీ. బాహుమూలంబునఁ బరమేష్ఠి యాబాహు
మధ్యమందునను శ్రీమాధవుండు
ఘనముగా బంధమందున నుమాపతియుఁ గ
రాగ్రమందునను బార్వతియుఁ దనరె
నదె బాహుదండంబునందుఁ ద్రిమూర్తులు
గోవిందుఁ డమరె నంగుష్ఠమందుఁ
దగె షణ్ముఖుండును దర్జనియందునఁ
బరఁగె మధ్యమమున భాస్కరుండు

గీ. మారుతుఁ డనామికందు నమరెఁ గనిష్ఠి
కందు గురువును గరతలమందు శశియు
గలరెదరు పాత్రకుఁ వామహస్తమునను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 53

సీ. భుజమూలమున ధాత్రి భుజమధ్యమున వాణి
బాహుదండంబునఁ బార్వతియును
మణిబంధమున రవి మఱి కరాగ్రం బింద్రుఁ
డంగుష్ఠమునను దా నంగజుండు
తర్జనియందునఁ దనరఁ బావకుఁడును
గరిమ మధ్యమునను గమలభవుఁడు
నరయ ననామిక కంబరమే వేల్పు
దగఁ గనిష్ఠికకు గంధర్వు లరయ

గీ. వెలమిఁ గరతలమందున నిద్ధరయును
నమరి పాత్రకు దక్షిణహస్తమునను,
వెలసియుండురు వేల్పులు వేడ్క మీఱ
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 54

పాత్రగమనలక్షణము

క. హరిహంసదంతిలావక
వరశిఖి కుక్కుట బకాదివరగమనములున్
నిరతంబు దెలిసి పాత్రయు
గరిమను వెలయంగవలయుఁ గస్తురిరంగా ! 55

నేత్రభేదలక్షణము

క. [1]ఆలోకితావలోకిత
జాలప్రలోకిత[2]విలోక[3]సమసాచియునున్
ఉల్లోకితానువృత్తముఁ
గా లలి నేత్రములు చెలఁగుఁ గస్తురిరంగా ! 56

శిరోభేదలక్షణము

వ. ఇఁక, నాకంపితంబును, నుద్వాహితంబును, నధోముఖంబును, బరాఙ్ముఖ పరావృత్తంబును, లోలనా లోళితంబును, నంచితంబును, బరివాహితంబును నను నీతొమ్మిది విధములును బాత్రకు [4]శిరోభేదంబు లనంబరఁగుచుండు. 57

ఆకంపితశిరోలక్షణము

క. ఆకాశభూములకు శిర
మేకముగాఁ గదలెనేని యెలమిని దానిన్
ఆకంపితశిర మందురు
కాకాసురదనుజభంగ ! గస్తురిరంగా ! 58

---

1. "సమమాలోకితం సాచీ ప్రలోకితనిమీలితే। ఉల్లోకితానువృత్తేచ తథాచైవావలోకితమ్ ॥ ఇత్యష్టదృష్టిభేదాస్తు కీర్తితా భరతాగమే" అభి—108 శ్లో. చూ: వీనిలక్షణములు: అభి. 109–120.
2. విలోకము = విశేషముతోఁగూడినచూపు; నిమీలితముకాఁదగును. "దృష్టేరర్ధవికాసో నిమీలితా దృష్టి కీరితా" అభి. 116 శ్లో.
3. సమాహారద్వంద్వము.
4. ఈ శిరోభేదంబులకు వినియోగముఁగూడఁజెప్పఁబడినది. చూ: సం. అభి - 59 శ్లో.

ఉద్వాహిత శిరోలక్షణము

క. పరఁగను నూర్ధ్వముఖంబుగ
శిరమును గదలించియున్నఁ జెన్నుగ నదియున్
మఱి యుద్వాహితశిర మని
గరిమను జెలువొందుచుండుఁ గస్తురిరంగా! 59

అధోముఖశిరోలక్షణము

క. చెలఁగ నధోముఖముగ శిర
మెలమిని గదలించియున్న నిలలోపలనున్
వెలయు నధోముఖశిర మోఁ
గలుషాపహా! దనుజభంగ! కస్తురిరంగా! 60

పరాఙ్ముఖశిరోలక్షణము

క. తనరఁగఁ బార్శ్వముగా శిర
మొనయఁగఁ గదలించియున్న నింపుగ నదియుం
బొనరఁ బరాఙ్ముఖశిర మని
ఘనముగఁ జెలువొందుచుండుఁ గస్తురిరంగా! 61

పరావృత్తశిరోలక్షణము

క. మెడ యొఱగఁజేసి శిరమును
నడరఁగఁ గదలించియున్న నది ధారుణిలోఁ
దొడరుఁ బరావృత్తం బని
కడువడి శిర మిందుఁ బరఁగుఁ గస్తురిరంగా! 62

లోలనాశిరోలక్షణము

క. చెలువుగ శిరమును నెదురుగఁ
బలుమఱు గదలించియున్నఁ బంకజనేత్రా!
అల లోలనశిర మా నది
కలుషాపహా! దనుజభంగ! కస్తురిరంగా! 63

[1]లోలితశిరోలక్షణము

క. వలయాకారముగా శిర
మెలమిని గదలించియున్న నిరవుగ ధరలోఁ
జెలువుగ లోలితశిర మౌఁ
గలుషాపహా! దనుజభంగ! కస్తురిరంగా! 64

అంచితశిరోలక్షణము

క. భుజముందు శిరము గదలిన
నిజముగ నంచితశిరం బని యెదరు భువిలో
సుజనావన! భవమోచన!
గజభయహర! దనుజభంగ! కస్తురిరంగా! 65

పరివాహితశిరోలక్షణము

క. ఒప్పరఁగ శిరమును మిక్కిలి
మొనసెడున ట్టుభయపార్శ్వములఁ గదలింపన్
విను పరివాహితశిర మౌ
ఘనసన్నిభ! వరశుభాంగ! కస్తురిరంగా! 66

మేళలక్షణము

చ. చెలువుగ వామభాగమునఁ జేరి మృదంగము నుండ, నంతటం
బలుమఱు దాళధారి మఱి బాగుగ దక్షిణభాగమందునన్
వెలయఁగ, గాయకుండు ముఖవీణెయునున్ శ్రుతివారలందఱున్
నెలఁతకు వెన్కనుండవలె, నిక్కము, కస్తురిరంగనాయకా! 67

నృత్యలక్షణము

క. శిరమును నేత్రముఁ గరములు
నిరవుగఁ బాదములుఁ గూడి యెలమిని నొకటై
బరువునఁ గదలిన నది మఱి
గరిమను నర్తన మటంద్రు, కస్తురిరంగా! 68

---

1. 'ఆలోలితశిర' మనియు దీనికి వ్యవహారము. "మండలాకారవద్భ్రాన్త మాలోలితశిరో భవేత్". (సం. అభి. 62 శ్లో). లోలితమునకు గ్రంథాంతరమందు లక్షణము వేఱుగాఁ జెప్పఁబడినది. 'శిరసాస్యల్లోలితం గర్వాధిక్యా చ్ఛిథిలలోచనమ్' (సం. అభి. 95 శ్లో.)

పంచచామరము

మురాసురాదిదైత్యభంగ! మోహనాంగ! కేశవా!
పురారిమిత్ర! శ్రీకళత్ర! పుండరీకవందితా!
సరోజనేత్ర! సచ్చరిత్ర! సామజేంద్రపాలకా!
ధరాధినాథ! దేవరాజతాపసాభివందితా! 69

గద్యము

ఇది, శ్రీవాసుదేవ కరుణాకటాక్షవీక్షణాకలిత శృంగారరసప్రధాన సంగీత సాహిత్యభరతశాస్త్రవిద్యాపారంగత శ్రీమద్యాజ్ఞవల్క్యాచార్యపదారవింద మకరంద బిందుసందోహ పానతుందిల మిళిందీభూతనిజాంతరంగ శ్రీమృత్యుంజయార్య పుత్ర కాశ్యపగోత్రపవిత్ర సుజనవిధేయ లింగముగుంట మాతృభూతనామధేయ ప్రణీతంబైన యభినయదర్పణం బను మహాప్రబంధంబునందు, సభాలక్షణంబును, సభాపతిలక్షణంబును, రంగపూజాయంత్రలక్షణంబును, భూమిలక్షణంబును, దాళలక్షణంబును, ధాత్రిలక్షణంబును, గాయకలక్షణంబును, పాత్రలక్షణంబును, పాత్రదశప్రాణలక్షణంబును, పాత్రాంగదేవతాలక్షణంబును, పాత్రగమనలక్షణంబును, నేత్రభేదశిరోభేదలక్షణంబులును, మేళలక్షణంబును, నృత్యలక్షణంబును, నిన్నియుం గల ప్రథమాశ్వాసము. 70

అభినయదర్పణము

ద్వితీయాశ్వాసము

—★—

అసంయుతలక్షణము

క. శ్రీరమణీమణివల్లభ!
వారిజదళనేత్ర! సుజనవాంఛితఫలదా!
నారదమునివందితపద!
కారుణ్యమయాంతరంగ! కస్తూరిరంగా! 1

వ. అవధరింపుము.

క. వరుసగ నసంయుతహస్తము
వెరవుగఁ దెల్పెదను నష్టవింశతి యిపుడున్
మఱి లక్షణలక్ష్యంబులు
గ్రహియింపుము! వరశుభాంగ! కస్తూరిరంగా! 2

వ. ఇఁక, బతాకంబును, ద్రిపతాకంబును, నర్ధపతాకంబును, గర్తరీముఖంబును మయూరార్ధచంద్రంబులును, నరాళంబును, శుకతుండంబును, ముష్టియు, శిఖరంబును, గపిత్థ కటకాముఖంబులును, సూచీ చంద్రకళాహస్తంబులును, గోశహస్తంబును, సర్పశీర్ష మృగశీర్షంబులును, సింహముఖంబును, లాంగూల సోలపద్మంబులును, జతురహస్తంబును, భ్రమరహస్తంబును, హంసాస్య హంసపక్షంబులును, సందంశంబును, ముకుళంబును, దామ్రచూడ త్రిశూలంబులును నను నీయష్టవింశతియు నసంయుతాఖ్యహస్తంబు లనం బరఁగుచుండు, నందు. 3

పతాకహస్తలక్షణము

గీ. గరిమ నంగుష్ఠమును వంచి కడమ వ్రేళ్లు
లన్నియును గూర్చి చాఁచిన, వన్నె మీఱఁ
జెలఁగిన, బతాక మని చాల వెలయుచుండు
రాక్షసవిరామ! కస్తూరిరంగధామ! 4

పతాకహస్తవినియోగము

వ. మఱియు నాట్యారంభమందు, మేఘమందు, వలదనుటయందు, నిశియందు, వాయుస్పర్శంబులయందు, సమరబృందములఁ జూపుటయందుఁ, దరంగంబులయందు, ఖడ్గములయందుఁ, దాపములయందు, ధారణియందు, నాశీర్వాదములయందుఁ, దాననుటయందు, నక్కడక్కడననుటయందు, శపథంబునందు, శయనంబునందుఁ, [1]దాళపత్రములయందుఁ, [2]బ్రతాపంబునందు, ఫలద్రవ్యాదిస్పర్శంబులయందు, నశ్వమందు, ఖండించుటయందు, సంబుధియందు, దొడ్డవార లనుటయందు, దొరలయందు, దినమాసవర్షసూచనలయందుఁ, గవాటంబులు మూసి తెఱచుటయందుఁ, బొమ్మనుటయందు, శ్లాఘించుటయందు, సంగాదిస్పర్శంబులయందు, సమమనుటయందు, సప్తవిభక్తుల తెఱఁగుం జూపుటయందుఁ, బ్రసాదంబు గైకొనుటయందుఁ, గరతాడనంబులయందుఁ, బీఠంబులయందు, మానినీమణులకుచస్థలం బట్టుటయందుఁ బతాకహస్తంబు వర్తించుచుండు, నంత 5

త్రిపతాకహస్తలక్షణము

క. మఱియును సపతాకంబుగ
వరుస ననామికవ్రేలు వంచిన నదియుఁ
ఇరవుగఁ ద్రిపతాకం బని
గరిమను జెలువొందుచుండుఁ గస్తూరిరంగా ! 6

త్రిపాతాకహస్తవినియోగము

సీ. వెలయుచుండుఁ గిరీటవృక్షంబులకు మఱి
పాకశాసనునకు బాణమునకు
మొగిలిపుష్పానకు మొనయు చెక్కిళ్లకు
మెలఁగు వహ్నిజ్వాలమెఱుపులకును
దనరువజ్రాయుధంబునకు దీపమునకు
నేపు మీఱఁగఁ ద్రిప్పిచూపుటకును

---

1. తాళపత్రములను గుఱించి చెప్పుటయందు. 2. ప్రతాపమునుగూర్చి పలుకునప్పుడు.
"తాళపత్రే చ వేషే చ ద్రవ్యాదిస్పర్శనే తథా" "ప్రతాపే చ ప్రసాదే చ చంద్రికాయాం ఘనాతపే"
(చూ: సం. అభినయ. 212, 210 శ్లో.)

బరమేశ్వరునకును బద్మనాభునకును
సారిదిఁ బ్రకాశంబుఁ జూపుటకును

గీ. వేడ్కఁ రతికేళి మఱి కూడి వీడుటకును
నిన్ని తావుల వర్తించి చెన్ను మీఱు
నిలను ద్రిపతాకహస్తంబు నిందిరేశ!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 7

అర్ధపతాకహస్తలక్షణము

గీ. ఎనయఁ ద్రిపతాకహస్తమందునఁ గనిష్ఠ
వ్రేలు గూరిచి వంచిన వివరమునను
ధరణిలోఁ జూడ నర్ధపతాక మయ్యె
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 8

అర్ధపతాకహస్తవినియోగము

గీ. చిగురుకును [1]ఛురికకు ధ్వజశృంగములకు
రమణినుదుటికి రెంటికి ఱంపమునకు
వచ్చు నర్ధపతాకంబు వైపు మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 9

కర్తరీముఖలక్షణము

గీ. అరయ నర్ధపతాకంబునందు మిగులఁ
దర్జనిక వ్రేలు వెలిగాను దాఁచి యున్నఁ
గర్తరీముఖహస్త మై ఘనత కెక్కు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 10

కర్తరీముఖహస్తవినియోగము

చ. మరణము భేదమున్ మెఱపు మాటికిసిం గడకంటిదృష్టియున్
వెరవుగఁ దల్లక్రిందులును వేదనచేఁ దమిచేతఁ బొర్లునున్
నిరతము దీఁగె లల్లుకొను నేర్పును వచ్చిన నిన్ని తావులన్
వరుసగఁ గర్తరీముఖము వైపుగఁ గస్తురిరంగనాయకా! 11

1. "క్రకచే ఛురికాయాంచ ధ్వజే గోపుర శృంగయోః" (సం. అభినయ, 286 శ్లో.)

మయూరహస్తలక్షణము

గీ. మెఱయ సంశ్లిష్టమున ననామికను గూర్చి
కడమ వ్రేళ్లను జాఁచిన ఘన మయూర
హస్త మనుపేర విలసిల్లు నవనిలోన
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 12

మయూరహస్తవినియోగము

చ. నెమలిని దీఁగె లల్లుటను నిక్కముగా శకునంబుఁ జూడనున్
రమణులు కాటు కుంచుటను రమ్యముగా మఱి బొట్టుపెట్టుటం
గ్రమముగ వాంతిచేయుటను గ్రమ్మఱఁ జూడఁగ నిన్నితావులం
దమర మయూర మై వెలయు నన్నిటఁ గస్తురిరంగనాయకా! 13

అర్ధచంద్రహస్తలక్షణము

క. ఇరవుగ నపతాకంబును
సరసను సంశ్లిష్ట మొనయఁ జాఁచిన నదియున్
మఱి యర్ధచంద్రహస్తము
గరిమను జెలువొందుచుండుఁ గస్తురిరంగా! 14

అర్ధచంద్రహస్తవినియోగము

సీ. సారెకుఁ గృష్ణపక్షాష్టమిశశిఁ జూపఁ
జెక్కిటఁ జెయ్యుంచి చింతపడను
నడుము వట్టుటకును మెడఁబట్టి నూకను
ధ్యానంబు సేయను దాన యనను
భల్లాయుధమునను బ్రార్థించుటను మఱి
చెలువొంద రామ రాఁ జేయుటకును
భుజము దట్టుక జెట్లు పోట్లాడఁ జూడను
సొంపుగా నమరులఁ జూపుటకును

గీ. జేరి యభిషేకమును వేడ్కఁ జేయుటకును
నరయఁగా నిన్నితావుల నర్ధచంద్ర
హస్త మది వచ్చు నిదె చూడు మంబుజాక్ష!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 15

అరాళహస్తలక్షణము

గీ. అనువుగాఁ జూడనుపతాకహస్తమునను
దర్జనిక వంచిపట్టిన ధర నరాళ
హస్తమయి చాలవేడ్కఁగా నతిశయిల్లు
రాక్షసవిరామ! కస్తురీరంగధామ! 16

అరాళహస్తవినియోగము

క. ఇరవుగ నాచమనీయముఁ
బరువడి సుడిగాలి నమృతపానంబుననున్
మఱి విషపానము సేయను
గరిమ నరాళంబు వచ్చుఁ గస్తురిరంగా! 17

శుకతుండహస్తలక్షణము

గీ. అరసి చూచిన మురహరి! మఱి యరాళ
నామకరమందు వంప ననామికంబు
నదియె శుకతుండహస్తమై యవని వెలయు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 18

శుకతుండహస్తవినియోగము

గీ. పరఁగుకుంతాయుధమునకు బాణమునకు
మఱియు మర్మము భేదించుమార్గమునకు
మెచ్చు శుకతుండహస్తమె వచ్చుఁగాదె
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 19

ముష్టిహస్తలక్షణము

గీ. పరఁగ వ్రేళ్లన్ని మఱి గూర్చిపట్టియున్న
ముష్టిహస్తం బదే యింద్రుడు మోహనాంగ!
భానుసంకాశ! నతజనభయవినాశ!
రాక్షసవిరామ! కసురిరంగదామ! 20

ముష్టిహస్తవినియోగము

చ. స్థిరముగ జుట్టు పట్టుకొని జెట్లడె యుద్ధముచేయ నందునన్
నిరతము దారహారములు నేర్పుగనన్ గళమందు వేయనున్
గరిమను దట్టిచే నడుముగట్టను దన్నెదిరించు వారలం
బరగను గొట్ట ముష్టి యిదె వచ్చును కస్తురిరంగనాయకా! 21

శిఖరహస్తలక్షణము

గీ. ముష్టిహస్తాన సంగుష్ఠ మూర్ధ్వముగను
జెలువు మీఱఁగ నెత్తిన శిఖర మౌను
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 22

శిఖరహస్తవినియోగము

సీ. వెడవిల్తునికి మఱి విలువట్టుటకును నా
లింగనంబునకును లింగమునకుఁ
జెలువొందఁ గోపురశృంగంబుఁ జూపను
నిది నిశ్చయం బన నేమి యనను
జేర్మి దంతముఁ జూపఁ బితృతర్పణమునకుఁ
గంబమునకు సధరంబునకును
ఘంట వాయింపను గా దని పల్కను
నెదిరిని నొడి వట్టి యాడ్చుటకును

గీ. బరఁగ శ్లేష్మంబు ననుటకు భయమునకును
శిఖరహస్తంబు వచ్చును జెన్నుమీఱ
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 23

కపిత్థహస్తలక్షణము

చ. తగవుగ ముష్టిహస్తమునఁ దర్జని వ్రేలిని నెత్తి వంచియు
న్నగడుకనిష్ఠకన్ వెలిగ నేర్పునఁ గొంచెము వంచిపట్టినం
బొగడఁ గపిత్థహస్త మయి పొందుగ ధారణిలోఁ జెలంగు నో
నగధర! వాసుదేవ! యదునందన! కస్తురిరంగనాయకా! 24

కపిత్థహస్తవినియోగము

చ. ఇరవుగ లక్ష్మివాణులకు నింపుగఁ దాళము వట్టునందుకుం
బరఁగను బాగ సుట్టుటకుఁ బాలను బిండను గొంగువట్టనుం
దిరముగఁ బూలు సుట్టఁగను దీపము ధూపముఁ జూపఁ జిల్కుకున్
మెఱయఁ గపిత్థహస్త మగు మేల్మిని గస్తురిరంగనాయకా! 25

కటకాముఖహస్తలక్షణము

ఉ. చేరినముష్టిహస్తమునఁ జెన్నుగ మధ్యపు వ్రేలిక్రిందుగాఁ
గూరిమి బొట్టవ్రేలి సదె గ్రుచ్చుక తక్కిన వ్రేళ్లు చేరిచన్
వారిజనాభ! యింక విను వైపుగనుం గటకాముఖంబు నా
సారెకుఁ దేజరిల్లు నిలఁ జక్కని కస్తురిరంగనాయకా! 26

కటకాముఖహస్తవినియోగము

చ. నిరతము వజ్రముష్టికిని నేర్పున బాణము నేయ నంగడాల్
గరిమను బట్టి యెత్తుటకు గట్టిగ నాజము ధాటిపోటకుం
దిరముగ వచ్చు నిందులను దేవర! యీకటకాముఖంబు దాఁ
గరివరదాప్రమేయ! భవఖండన! కస్తురిరంగనాయకా! 27

సూచిహస్తలక్షణము

గీ. పరగఁ దర్జనివ్రేలిని జాఁచిపట్టి
కడమవ్రేళ్ళను మడఁచిన గట్టిగాను
సూచిహస్తం బనంగను సొంపు మీఱు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 28

సూచిహస్తవినియోగము

సీ. పరఁగ నొక్కటి పరబ్రహ్మంబు ననుటకుఁ
జామరంబునకును జగతి యనను
నినునికి నూటికి నిది యది యనుటకు
జడకు ఛత్రంబు కాశ్చర్యమునకు

కానికానీ యని మేను సూపుకును
నిలలోన భేరి వాయించుటకును
కొనలు సూపుటకును గూర్మి సలాముకుఁ
జిక్కి పోవుటకును ముక్కునకును
గీ. గట్టివా డనుమెచ్చుకు గరిమ మీఱ
సోఁది నూఁగారుబారులఁ జూపుటకును
సూచిహస్తంబు వచ్చును సొంపు మీఱ
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 29

చంద్రకళాహస్తలక్షణము ; వినియోగము

గీ. మొనసి తర్జనికాంగుష్ఠములను జాఁప
నవనిఁ జంద్రకళాహస్త మగును మిగుల
విదియచంద్రుని కిది చెల్లు విమలచరిత !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 30

కోశహస్తలక్షణము

గీ. వెలయ విరళంబుగా నైదు వ్రేళ్లు సాఁచి
కొనలుఁ గొంచెము వంచినఁ గోశ మగును
సరసగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 31

కోశహస్తవినియోగము

చ. అనిశము పుట్టకుం బరఁగు నంతటఁ జెట్లకు స్వల్పభోజనం
బునకును బూలబంతులకుఁ బొందుగ ముగ్ధలు చెండ్లు చూపనున్
బనుపడఁ బూలబుట్టకును బాగుగ వడ్డన చేయుగిన్నెకు
న్నెనయుచు గోశహస్త మిల నింపుగఁ గస్తురిరంగనాయకా ! 32

సర్పశీర్షహస్తలక్షణము

గీ. అరయఁ దొలుతటిసపతాకహస్తమునకుఁ
గొంచెముగ వ్రేళ్ళనన్నిటి వంచియుండ
నిలను మఱి సర్పశీర్షమై చెలువు మీఱు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 33

సర్పశీర్షహస్తవినియోగము

సీ. [1]చందనంబునకును సర్పంబునకు మఱి
మెల్లగా ననుటకు మే లనంగఁ
బ్రోక్షింప మిక్కిలి పోషింప దేవాది
తర్పణాలకు నీళ్లు ద్రాగుటకును
హస్తికుంభస్థలం బందుఁ దట్టుటకును
దగ జెట్లు భుజములు దట్టుటకును
శాంతుఁడు ననుటకుఁ జల్లన యనుటకు
సాబాసు మంచిది చాలు ననను

గీ. సర్పశీర్షంబుహస్తంబు సరవిగాను
నిన్ని తావుల వర్తించు నింది రేశ !
సరసగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 34

మృగశీర్షహస్తలక్షణము

గీ. అరయఁగా సర్పశీర్షంపుహస్తమందుఁ
గూర్మిఁ గొనవ్రేలు మఱియు నంగుష్ఠ మమర
దాఁప మృగశీర్షహస్త మై తనరుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 35

మృగశీర్షహస్తవినియోగము

సీ. పడతులు చెక్కిళ్లఁ బసుపు వ్రాయుటకును
రాజీవనేత్ర మర్యాద యనను
వచ్చెదు ననుటకు వాదంబు సేయును
సోఁ కోర్చుకొన గోడఁ జూపుటకును
నెదురెదు రనుటకు నిల్లు సూపుటకును
నొనరఁగాఁ బిలువను నుండు మనను
మఱి ముగ్గు వెట్టను దిరుగాడుటకు నింకఁ
బేర్మిఁ ద్రిపుండ్రంబు వెట్టుటకును

1. 'చందనే భుజగే మందే ప్రోక్షణే పోషణాదిషు। దేవర్ష్యుదకదానేషుహ్యాస్ఫాలే గజకుంభయోః॥
ఙ్గాస్ఫాలేతుమల్లానాం యుజ్యతే సర్పశీర్షకః'. (సం. అభినయ. 828 శ్లో.)

గీ. బరఁగఁ బదములు ప్రియమునఁ బట్టుటకును
వెలయు [1] బరిచీలు వట్టను వేడ్కఁగాను
నెనసి మృగశీర్షహస్తమై తనరుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 36

సింహముఖహస్తలక్షణము

గీ. మఱి యనామిక యంగుష్ఠమధ్యములుఁ
గూర్చి మిగిలిన వ్రేళ్లను గువలయేశ!
చాఁచినను సింహముఖ మయి జగతి వెలయు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 37

సింహముఖహస్తవినియోగము

గీ. ఆజ్యహోమంబునకుఁ బిల్లి యస్థులకును
జింక కుందేలు వ్యాఘ్రంబు సింహములకు
నెలమి మఱి సింహముఖ మయి వెలయుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 38

లాంగూలహస్తలక్షణము

క. మఱి పద్మకోశమందున
వఱుస ననామికవు వ్రేలు వంచిన మఱియున్
నిరతము లాంగూలం బన
గరిమను జెలు వొందుచుండుఁ గస్తురిరంగా! 39

లాంగూలహస్తవినియోగము

సీ. చేమంతిపూలకుఁ జెలఁగిన యలనిమ్మ
పండ్లకు మఱి చిన్నచెండ్లకమరు
చిన్నిఘంటలకును గన్నేరుపూలకుఁ
బొనరఁ బోకలకును బుంటలకును

1. బరిచీ- ఈఁటె. "పరశుపట్టిసముల బాకుల వాడి, బరిచీల నుఱు గదాప్రముఖాయుధముల" (సారం ౨ - భా.)

పొన్నకాయలకును బొడ్డుమల్లెలకును
గుండలంబులఁ జూప మెండుగాను
చిన్నిగిన్నెలకును సున్నపుఁగాయకు
సొరిది సుగంధంబు చూపుటకును

గీ. మెఱయు మఱి యిన్నితావుల గరిమ మీఱి
యిలను లాంగూలహస్తంబు నిందిరేశ !
సరసగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 40

[1] పద్మకోశహస్తలక్షణము

గీ. వెలయ మఱి యైదు వ్రేళ్ళను విరళములుగఁ
బట్టి మేలుగ వంచిన దిట్టముగను
బద్మకోశంబు సుమ్మది పద్మనాభ !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 41

పద్మకోశహస్తవినియోగము

సీ. చక్రవాకములకుఁ జాతకంబులకును
గోమరొప్పు గుంటకఁ గొవ్వెకును
వెలఁగపండ్లకు నింక వెలఁదిపాలిండ్లకుఁ
బండ్లకు గజనిమ్మపండ్ల కమరు
పూర్ణచంద్రునికిని బురికిని మేడకు
సొగసుకు నెమ్మోముఁ జూపుటకును
దామరపూలకుఁ దనరుపట్నమునకు
దేవళంబులకును దేరులకును

గీ. తెలఁగఁ [2] కలకలశబ్దంబుఁ దెలుపుటకును
మంచిసౌందర్యమునకు శ్లాఘించుటకును
బద్మకోశంబు వచ్చును బాగు మీఱ
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 42

---

1. దీనినే "సోలపద్మహస్తము"నుగాను వ్యవహరింతురు. "కనిష్ఠాద్యావర్తితాశ్చ ద్విరళాస్సోలపద్మకః". (సం. అభి. 355 శ్లో).

2. "........తటాకే శకటే చక్రవాకే కలకలారవే। శ్లాఘనే సోలపద్మశ్చ కీర్తితో భరతాగమే" (సం. అభినయ. 357 శ్లో.)

చతురహస్తలక్షణము

ఉ. సారెఁ గనిష్ఠికాంగుళిని జాఁచియుఁ దక్కినమూఁడువ్రేళ్లనుం
గూరిమి మీఱఁ గూర్చి యవె కొంకక మధ్యవువ్రేలిక్రిందుగాఁ
జేరినబొట్టవ్రేలి నికఁ జెన్నుగ వంచియుఁబట్టి చూపఁగా
నారమణీయ మౌచతురహస్తము గస్తురిరంగనాయకా! 43

చతురహస్తవినియోగము

సీ. అనువుగాఁ గస్తూరి యనుటకుఁ జెలువొందు
    మద్రదేశాలకుఁ జెమ్మకు సగవి నమరఁ
మఱియు సువర్ణ తామ్రాదిలోహములకు
    వరలు నానావిధవర్ణములకు
కొంచెము చనుటకుఁ గోపుకొప్పుఁ గంటికిఁ
    దోలఁగ రసానకుఁ దునుకలకును
దగవుగా నింతమాత్రంబు మెల్లన యనఁ
    బరువడి ఘృతతైలపాత్రములకు

గీ. కాంతసడలకు మఱి హంసగుహములకుఁ
జతురహస్తంబు నచ్చును సరవి మీఱ
నరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 44

భ్రమరహస్తలక్షణము

గీ. పొనర నంగుష్ఠమధ్యమములను గూర్చి
గరిమఁ దర్జని వంచుక కడమువ్రేళ్ళు
చాఁచినంతనె భ్రమరహస్తంబు నగును
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 45

భ్రమరహస్తవినియోగము

గీ. పరఁగ నిలఁబోనఁ జెన్నొందు భ్రమరమునకు
నరయఁ గోకిలకును జెల్లు సమరవంద్య!
భ్రమరహస్తంబు మిక్కిలి భావములగ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 46

[1] హంసహస్తలక్షణము

గీ. కొమరు మీఱఁ దర్జనిక యంగుష్ఠ మమరఁ
జేర్చి మిగిలినవ్రేళ్లను జెన్నుమీఱఁ
జాఁప నది హంసహస్తమై చాలియుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 47

హంసహస్తవినియోగము

చ. చెలువుగఁ బూలు గోయఁగను జిత్రము వ్రాయఁగఁ బొట్టు గట్టఁగా
నిల నుపదేశముం దెలుప నింపుగ హంసకుఁ [2] బులకరింపఁగాఁ
బలుమఱు వాసుదేవుపదపద్మము ధ్యానముచేయ నందునుం
దలకొను హంసహస్త మిది తథ్యము గస్తురిరంగనాయకా! 48

హంసపక్షహస్తలక్షణము

గీ. చెలువు మీఱఁగ మఱి సర్వశీర్షమందు
సరగఁ జిటికెనవ్రేలిని జాఁచియున్న
హంసపక్షం బటంచని యవని వెలయు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 49

హంసపక్షహస్తవినియోగము

చెలువుగ నేటికట్టకును జెన్నుగ వారిధి గోడఁ జూపనుం
బలుమఱు సేతువందు మఱి బాగుగ [3] నా అని లెక్కపెట్టనున్
సలలితకీర్తి నాకనకు శాంతిని జేయుటయందు మిక్కిలిం
జెలఁగును హంసపక్ష మిలఁ జెన్నుగఁ గస్తురిరంగనాయకా! 50

1. ఈహంసహస్తమనకే 'హంసాస్యహస్త'మనియుఁ బేరు. "మధ్యమాద్యాస్త్రయోఽఙ్గుళ్యః ప్రసృతా విరళాయది॥ తర్జన్యఙ్గుష్ఠసంయోగే హంసాస్యకర ఈరితః." (సం. అభి. 879, 880 శ్లో.)

2. "రచనేయాపతాదీనాం పులకే మార్త్రికేమణౌ । వేణువాదే సంయుతశ్చ ధ్యాసనాయాం నిజాత్మని" (సం. అభి. 387 శ్లో).

3. "షట్సంజ్ఞాయాం సేతుబంధే నఖరేఖాఙ్కనే తథా । విధానే హంసపక్షోఽయం కీర్తితో భరతాగమే" (సం. అభినయ. 390 శ్లో.)

సందంశహస్తలక్షణము

గీ. ఎలమిఁ దర్జనిమధ్యమములను జేర్చి
గరిమ నంగుష్ఠమునఁ గూర్చి కడమ వ్రేళ్ళు
సాఁచినది సందశం బని జగతి వెలయు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 51

సందంశహస్తవినియోగము

సీ. చేరి ముత్యములకు వారిబిందువులకుఁ
గొమరొప్ప రుద్రాక్షగుళికలకును
గరిమ మల్లెలకును గర్పూరమునకును
మఱి పగడములకు మాత్రలకును
సొమ్ము వెట్టుటకును సోఁది వాసనచూడ
హావనంబులకు దేవతార్చనలకు
వైడూర్యమునకును బరఁగఁ గెంపులకును
ముద్ర వేయుటకును ముదము మీఱ
గీ. నొసరఁ జెలియలు మడుఁపుల నొసఁగుటకును
నరయ సందంశహస్తంబు ననువుగాను
నిన్ని తావుల వర్తించి చెన్ను మీఱు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 52

ముకుళహస్తలక్షణము

గీ. ఒనరఁగా నైదువ్రేళ్లను నొకటిగాను
గూర్చినంతనె ముకుళమై గొమరుమీఱు
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 53

ముకుళహస్తవినియోగము

సీ. పరఁగ దానములకుఁ బ్రాణంబు లనుటకు
నేమాఱు సొలపున విరహమునకుఁ
బరువడి మదనునిపంచబాణములకు
మఱి భోజనమునకు మానమునకుఁ

దామర మొగ్గకుఁ దగవుగా [1] నై దన
శాకపాకములను జెలఁగి యిడను
గదళిపుష్పమునకుఁ గలువలమొగ్గకు
మెచ్చి ధనము చాల నిచ్చుటకును

గీ. ప్రేమ మీఱఁగ ముద్దులు వెట్టుటకును
దగవుగా నిన్ని తావులఁ దనరుచుండు
ముకుళహస్తంబు నిలలోన, మోహనాంగ!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 54

తామ్రచూడహస్తలక్షణము

గీ. అనువు మీఱఁగ ముకుళహస్తంబునందుఁ
దర్జనిక వ్రేలు వంచినఁ దగవుగాను
దామ్రచూడం బటంచనఁ దనరుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 55

తామ్రచూడహస్తవినియోగము

గీ. ఒనర వాయసమునకును నొంటె కమరుఁ
గుక్కుటము మూషికంబును గొంగ యనను
జెల్లు నిదె తామ్రచూడంబు చెలువు మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 56

త్రిశూలహస్తలక్షణము

క. పరువడిఁ జిటికెనవ్రేలును
గుఱుచగ నంగుష్ఠ మెలమిఁ గూర్చుక మిగులన్
మఱి మూఁడువ్రేళ్లు సాఁచిన
గరిమఁ ద్రిశూలంబు నయ్యెఁ గస్తురిరంగా! 57

1. "ఆత్మని ప్రాణనిర్దేశే పఞ్చసఙ్ఖ్యానిరూపణే" (సం. అభి.)

త్రిశూలహస్తవినియోగము

క. ఎలమిని ముల్లోకములకుఁ
బలుమఱు మూఁటికిని బిల్వపత్రంబునకున్
వెలయుఁ ద్రిశూలంబునకును
గలిగెఁ ద్రిశూలంబు ధరను గస్తురింపంగా ! 58

మాలిని

సరసిజదళనేత్రా ! సజ్జనస్తోత్రపాత్రా !
హరిహయనుతపాదా ! యచ్యుతా ! లోకనాథా !
కలికలుషవిదారా ! కామినీచిత్తచోరా !
సంహృదయవిదారా ! పాహి శ్రీరంగశౌరీ ! 59

గద్యము

ఇది, శ్రీవాసుదేవ కరుణాకటాక్ష వీక్షణాకలితశృంగారరసప్రధాన సంగీత సాహిత్య భరతశాస్త్రవిద్యాపారంగత శ్రీమద్యాజ్ఞవల్క్యాచార్య పదారవింద మకరందబిందుసందోహపాన తుందిల మిళిందీభూతనిజాంతరంగ శ్రీమృత్యుంజయార్య పుత్ర కాశ్యపగోత్రపవిత్ర సుజనవిధేయ లింగముగుంట మాతృభూతనామధేయ ప్రణీతం బయినయభినయదర్పణం బను మహాప్రబంధంబునందు నసంయుతాఖ్యాష్టావింశతిహస్తంబులను బరగుచున్నయది ద్వితీయాశ్వాసము. 60

అభినయదర్పణము

తృతీయాశ్వాసము

—★—

సంయుతము

క. శ్రీవల్లభ ! నాపాలిటి
దైవము నీవే యటంచు స్థిరముగ మదిలో
నేవేళను భజియించెదఁ
గావుము ! నను వరసుభాంగ ! కస్తురిరంగా ! 1

క. చెలువుగ సంయుతహస్తం
బులరఁగ మఱి లక్ష్యలక్షణంబుల మిగులం
దెలియఁగ నిదె వివరించెదఁ
గలుషాపహ ! దనుజభంగ ! కస్తురిరంగా ! 2

వ. ఇట్లు మఱియును, నంజలిహస్తంబును, బుష్పపుటహస్తంబును, జతురస్రకంబును, స్వస్తికంబును, గర్తరీస్వస్తికంబును, డోలహస్తంబును, గపోతహస్తంబును, గర్కటహస్తంబును, నవహిత్థంబును, నుత్తానవంచితంబులును, గలశహస్తంబును, నుత్సంగశివలింగహస్తంబులును, నాగబంధహస్తంబును, శకటహస్తంబును, శంఖచక్రహస్తంబులును, సంపుటహస్తంబును, బాశకీలకహస్తంబులును, మత్స్యకూర్మ వరాహహస్తంబులును, సింహాహస్తంబును, గరుడహస్తంబును, ఖట్వాభేరుండహస్తంబులును నీ సప్తవింశతియు సంయుతాఖ్యహస్తంబులై పరఁగుచుండు, నంత 3

అంజలీహస్తలక్షణము ; వినియోగము

క. రెండుపతాకంబులు మఱి
దండిగఁ గరతలముఁ జేర్చి దండము వెట్టన్
మొండుగ వదనమున కా
ఖండలనుత ! యంజలిదియె గస్తురిరంగా ! 4

[1] పుష్పపుటహస్తలక్షణము

క. మఱి సర్పశీర్షహస్తము
వెరవుగఁ గరయుగముఁ జేరి వెలిగా మిగులన్
ఉరమున కెదురుగఁ బట్టిన
గరిమను నిది పుష్పపుటము గస్తురిరంగా ! 5

పుష్పపుటహస్తవినియోగము

క. భానుని కర్ఘ్యము లియ్యను
బూనికగా మంత్రపుష్పపుష్పాంజలులన్
మానుగ నీరాజనమునఁ
గానుకకును బుష్పపుటమె గస్తురిరంగా ! 6

[2] చతురస్రకహస్తవినియోగము

క. తురగము నెక్కినవానికి
మురహరి ! పట్టాభిషేకమునకును మిగులన్
మఱి ముఖచామరమునకును
గరిమను జతురస్రకంబె కస్తురిరంగా ! 7

స్వస్తికహస్తలక్షణము; వినియోగము

క. పరఁగఁ బతాకంబుల నిరు
కరములు నదె చేర్చి నోరు గట్టిగ మూయన్
నిరతము స్వస్తికహస్తము
గరిమను వినయంబునకును గస్తురిరంగా ! 8

---

1. "సంక్లిష్టా సర్పశీర్షాచేత్ భవేత్పుష్పపుటఃకరః" "సర్పశీర్షస్య పార్శ్వేత్వపరస్సర్పశీర్షకః। ధృతః పుష్పపుటాఖ్యస్స్యా దధీశః కిన్నరేశ్వరః" అను నీరెండు లక్షణములకంటెను నిది భిన్నముగా నగపడును.

2. "చతురస్రస్సమ్భృతో వక్షఃపురోగా కటకాముఖౌ"(సం. అభి. 478 శ్లో). అనునది చతురస్ర లక్షణము.

కర్తరీస్వస్తికహస్తలక్షణము

చ. సరగను గర్తరీముఖము సారెకు రెండుకరంబులందునున్
మఱి మణిబంధమందు నదె మాటికి మన్ననతోడఁ జేర్చి తా
విరళముగాను బట్టి నది వేమఱు గర్తరిస్వస్తికం బనన్
మురహరి! ధాత్రిలో వెలయు, మోహన! కస్తురిరంగనాయకా! 9

వినియోగము

గీ. పక్షులకుఁ దారలకు మఱి వృక్షములకు
మొనసి పర్వతములకు సమూహములకు
సారె కిటు సెల్లుఁ గర్తరీస్వస్తికంబు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 10

డోలాహస్తలక్షణము [1]

గీ. తొడరి సపతాకహస్తంబు నడుమునందు
రెండుకరములఁ బట్టిన మొందుగాను
డోలహస్తం బనంబడు మేలు దనర
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 11

వినియోగము

క. అల [2]పేరణికిని గడునై
మెలఁగిననాట్యంబునకును మేదినిలోనం
జెలఁగును డోలాహస్తము
గలుషాపహా! దనుజభంగ! కస్తురిరంగా! 12

కపోతహస్తలక్షణము

గీ. చేతు లటు కట్టుకొనను గపోత మౌను
సరగ భక్తిని గేశవు సన్నుతింపఁ
బొంకముగఁ జెల్లు మఱియు గపోత మిఁపుడు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 13

1. "పతాకాపూరుదేశస్థౌ డోలాహస్తోఽయ ముచ్యతే" అని లక్షణాంతరమును దీనికిఁ గలదు.
2. పేరణి—ఖాండముమీఁద జరపునృత్యము.

కర్కటహస్తలక్షణము

గీ. వెలయఁగను రెండుకరములవ్రేళ్ళు గ్రుచ్చి
యెదురుకొన చూపి యొమ్మున కెగయఁబట్టఁ
గర్కటకహస్త మనుచును ఘనత కెక్కు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 14

వినియోగము

గీ. మొనసి చూడంగ మఱియు సమూహమునకుఁ
గలుఁగుచీకటికి నిల నింక గృహమునకు
ధరను గర్కటహస్తంబు దనరుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 15

అవహిత్థహస్తలక్షణము

క. మఱి పద్మకోశహస్తము
నిరవుగఁ గరయుగమునందు నెదురుగఁ బట్టం
బరువడి నవహిత్థం బగుఁ
గరివరదా! దనుజభంగ! కస్తురిరంగా! 16

వినియోగము

క. ఎలమిని శృంగారమునకు
నెలఁతలకుచములకు మిగులనీటుకు వగ న్
అలయవహిత్థము సెల్లును
గలుషాపహ! దనుజభంగ! కస్తురిరంగా! 17

ఉత్థానవంచితహస్తలక్షణము ; వినియోగము

గీ. పొదలఁ ద్రిపతాకహస్తంబు భుజమునందు
రెండుకరములుఁ బట్టిన మోడుగాను
నదియె యుత్థానవంచిత మగును [1]హరికి
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 18

1. "త్రిపతాకా వంసదేశగతా వుత్థానవంచితః। విష్ణోరభినయే స్తమ్భభావనాయాం బుధోదితః।
ఉత్థానవంచితాభిఖ్య స్సర్వనాట్యేషు కీర్తితః॥" (సం. అభి. ౭౮౪ శ్లో).

కలశహస్తలక్షణము

క. విను మర్ధచంద్రహస్తము
వినుత! కరయుగమునందు నెదురెదురుగ నుం
గొనవ్రేళ్ళు వంచిపట్టిన
ఘనకలశకరంబు నదియె గస్తురిరంగా! 19

వినియోగము

చ. చెలువుగఁ బూర్ణకుంభమును శ్రీధర! యింకను నారికేళమున్
బలుమఱు గొప్పగుడ్లనను బాగుగ గుమ్మడికాయఁ జూపనున్
ఎలమిని గుత్తికిఁ మిగుల నింపుగ నీకలశంపుహస్తమే
చెలఁగును వాసుదేవ! భవ[illegible]త! కస్తురిరంగనాయకా! 20

ఉత్సంగహస్తలక్షణము

గీ. మొనసి మృగశీర్షహస్తముల్ ముందు వెనుకఁ
బరఁగ మణిబంధములఁ జేర్చి పట్టియున్న
నొనర నుత్సంగహస్తమై ఘనత కెక్కు-
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 21

వినియోగము

గీ. ఎనసి పితృవందనమునకు నింపు మీఱఁ
బరగ నాలింగనమునకు సన్నుతాంగ!
చెల్లు నుత్సంగహస్తంబు చెన్ను మీఱ
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 22

శివలింగహస్తలక్షణము; వినియోగము

చ. చెలువుగ దక్షిణంబయినచేతను నాశిఖరంబుఁ బట్టియుం
బలుమఱు వామహస్తమున బాగుగ బట్టియు నర్ధచంద్రము
న్నెలమిఁ రెండుఁ జేర్చినను నింపుగ నాశివలింగహస్తమై
యలరును లింగభావనకు నంతటఁ గస్తురిరంగనాయకా! 23

నాగబంధహస్తలక్షణము

ఉ. వేములు సర్పశీర్షమును వేడ్కను రెండుకరంబులందునున్
ప్రేమ నధోముఖంబుగను బెంపుగ నామణిబంధమందునున్
సామిగఁ జేర్చి వక్షమున సారెకుఁ బట్టిన హస్తమెప్పుడున్
నామము నాగబంధ మఘనాశక ! కస్తురిరంగనాయకా ! 24

వినియోగము

గీ. వినుము ! పొదరిండ్లకును సర్ప మెనయుటకును
ధర నథర్వంపువేదమంత్రంబునకును
నాగబంధంబు సెల్లును నయముగాను
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 25

శకటహస్తలక్షణము

క. ఇల భ్రమరాస్త్రము లురమునఁ
బలుమఱు గరయుగమునందుఁ బట్టుక వెలిగా
నలయంగుళులును జాఁచినఁ
గలిమలహా ! శకట మగును గస్తురిరంగా ! 26

వినియోగము

గీ. రమ్యముగఁ జూడ నిలలోన రాక్షసులకుఁ
బరఁగ సింహంబునకు బహుభయమునకును
జెలఁగి శకటంబు హస్తంబు సెల్లు జగతి
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 27

శంఖహస్తలక్షణము ; వినియోగము

గీ. ఎనసి యాసర్పశీర్షంబు నెడమచేతఁ
బరఁగఁ గుడిచేత శిఖరంబుఁ బట్టి గూర్ప
శంఖహస్తంబు నగు నది శంఖమునకె
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 28

చక్రహస్తలక్షణము ; వినియోగము

చ. వరుసగ నర్ధచంద్రములు వైపుగఁ బట్టుక రెండుచేతులం
బరువడి నడ్డదిడ్డముగ బాగుగఁ జేతులు మూసి పట్టుచో
నిరవుగఁ జక్రహస్త మగు నింపుగఁ జక్రము సూపఁ జెల్లునో
మురహర ! వాసుదేవ ! విను, మోహన ! కస్తురిరంగనాయకా ! 29

సంపుటహస్తలక్షణము ; వినియోగము

క. ఇరుకరపుసర్పశీర్షము
మురహారి ! కరతలము లడ్డముగ మూసినచో
సరవిని సంపుటహస్తము
గరిమను సంపుటమునకును గస్తురిరంగా ! 30

పాశహస్తలక్షణము

చ. పరఁగిన సూచిహస్తములు బాగుగఁ బట్టుక రెండుచేతులన్
వరుసగఁ దర్జనీలు నడె వంచుక వ్రేళ్లను రెంప సేర్చి తా
గరిమను [1] నూర్ధ్వధోముఖముఁగా మఱియున్ మెలిగాను బట్టినన్
నిరతము పాశహస్త మగు నిశ్చము గస్తురిరంగనాయకా ! 31

వినియోగము

గీ. పరఁగ నన్యోన్యకలహపాశంబులకును
నెలమి ద్వేషంబునకు మఱి గొలుసునకును
ననువుగా బాశహస్తమై యలరుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 32

కీలకహస్తలక్షణము

చ. అలమృగశీర్షహస్తములు నంతట నూర్ధ్వ మధోముఖంబుఁ గా
నెలమిఁ గనిష్ఠికాంగుళిని నించుక వంచియు రెండుఁ గూర్చియున్
మెలిగను బట్టియున్న నది మేదినిలోనను గీలకం బగున్
జలరుహనేత్ర ! భక్తజనసన్నుత ! కస్తురిరంగనాయకా ! 33

---

1. 'ఊర్ధ్వాధోముఖము'లని యుండఁదగును,

వినియోగము

క. చెలువుగ స్నేహాలను మఱి
పలుమఱు మగఁ డాలిఁ జెట్టపట్టను మిగులన్
నిరతం బనుకూలతకును
గరిమను గీలకము వచ్చుఁ గస్తురిరంగా ! 34

మత్స్యహస్తలక్షణము ; వినియోగము

గీ. మఱి పతాకంపుఁగరముపైఁ గరముఁ జేర్చి
సాగ నంగుష్ఠములు రెండుఁ జాఁచియున్న
మత్స్యహస్తంబు నది మఱి మత్స్యమునకె
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 35

కూర్మహస్తలక్షణము

గీ. నెగడుమత్స్యంబునందుఁ గనిష్ఠికలను
రెండువ్రేళ్లను జాఁచిన మొందుగాను
కూర్మహస్తంబు నగు నది కూర్మమునకె
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 36

వరాహహస్తలక్షణము

చ. అరుదుగ [1] దక్షిణంబునను నామృగశీర్షముఁ బట్టి యంతటన్
వరుసఁ బతాకహస్తమును వామకరంబునఁ బట్టి కూర్చినన్
మఱియు వరాహహస్త మగు మాధవ ! చెల్లును సూకరంబుకే
మురహరి ! వాసుదేవ ! యఘమోచన ! కస్తురిరంగనాయకా ! 37

సింహహస్తలక్షణము

చ. ఎనసినపద్మహస్తములు నింపుగ రెండుకరంబులందునుం
దనరఁ గనిష్ఠికంబు లవె తథ్యము వంచుక ముందు వెన్కగా
ఘనమణిబంధమందు మఱి గ్రక్కునఁ జేర్చిన సింహహస్త మౌ
వనరుహనేత్ర ! కేసరికి వచ్చును గస్తురిరంగనాయకా ! 38

---

1. దక్షిణము = దక్షిణహస్తము.

గరుడహస్తలక్షణము ; వినియోగము

చ. తడయక యర్ధచంద్రములు ధాటిగ రెండుకరంబులందునుం
దొడిఁబడి ముందు వెన్క గను దోయరుహానన ! చేర్చి యంతటన్
విడువక యంగుళీ మెలిక వేసిన నాగరుడంపుహస్తమై
యడరును వైనతేయునికి నచ్యుత ! కస్తురిరంగనాయకా ! 39

ఖట్వాహస్తలక్షణము

గీ. ఎలమిఁ జతురంపుహస్తంబు లెదురెదురు గఁ
గూర్చి తర్జనియుగము నంగుష్ఠయుగము
చాఁప నది ఖట్వాహస్తమై చాలియుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 40

వినియోగము

క. మంచానికి నుయ్యాలకు
నెంచఁగఁ దగువారిధికిని నీఖట్వాకరం
బుంచితముగ వచ్చును మఱి
కంచిపురీవరదరాజ ! కస్తురిరంగా ! 41

భేరుండహస్తలక్షణము

గీ. మఱి కపిత్థయుగంబును గరములందుఁ
బట్టి మణిబంధములుఁ జేర్ప దిట్టముగను
గండభేరుండహస్తమై ఘనత కెక్కు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 42

దేవతాహస్తలక్షణము

చ. వెరవుగ ధాత యీశ్వరుడు విష్ణువు భారతి లక్ష్మి పార్వతుల్
పరఁగ వినాయకుండు మఱి బాగుగ షణ్ముఖుఁ డంగజుండునుం
బరఁగఁగ దిక్పతుల్ మిగులఁ బంకజనాభ ! దశావతారముల్
స్థిరముగ హస్తభావములు దెల్పెదఁ గస్తురిరంగనాయకా ! 43

బ్రహ్మదేవహస్తలక్షణము

క. కుడిచేతను హంసాస్యము
గడువడిఁ జతురంబు నెడమకరమునఁ బట్టం
బొడమిని విధిహస్తం బయి
గడిదేఱును గలుషభంగ! కస్తురిరంగా! 44

ఈశ్వరహస్తలక్షణము

చ. మొనసినశంఖహస్తమును ముందఱఁ బట్టుక వామపార్శ్వమున్
ఘనత్రిపతాకహస్తమును గట్టిగ దక్షిణహస్తమందునం
బనివడ వామహస్తమును బాగుగ నామృగశీర్షహస్తము
న్నెనయఁగఁ బట్టి చూపినను నీశ్వరహస్తము రంగనాయకా! 45

విష్ణుహస్తలక్షణము

గీ. ఒనరఁ ద్రిపతాకములు శిరయుగమునందుఁ
బరఁగ భుజములకెగువగాఁ బట్టియున్న
మెఱసి శ్రీవిష్ణుహస్తము మేలు దనరు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 46

సరస్వతీహస్తలక్షణము

క. వామకరంబున హంసము
వేమఱు గుడిచేత సూచి వెలయఁగఁ బట్టం
బ్రేమను భారతిహస్తము
గాముని గన్నయ్య! వినుము కస్తురిరంగా! 47

లక్ష్మీహస్తలక్షణము

క. మాపక యుభయకరంబులఁ
బూని కపిత్థంపుఁగరము భుజముల కెగువన్
దా నిటు వట్టిన శ్రీ యై
గానంబడు ఖగతురంగ! కస్తురిరంగా! 48

పార్వతీహస్తలక్షణము

గీ. చెలువుగను నర్ధచంద్రంపుఁజేతియందుఁ
బరఁగ వరదాభయంబులు పట్టియున్నఁ
బార్వతీహస్త మై చాల బాగు మీఱు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 49

వినాయకహస్తలక్షణము

గీ. మఱి కపిత్థంబులును రెండుఁ గరములందు
నుదరమున కెదురుగఁ బట్ట నొప్పుగాను
నిల వినాయకహస్త మై యేపు మీఱు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 50

షణ్ముఖహస్తలక్షణము

గీ. [1] సొరిది వామకరంబు త్రిశూలమునను
జేరి దక్షిణహస్తంబు శిఖరమునను
సరసి పట్టిన షణ్ముఖహస్త మగును
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 51

గీ. పొదల నర్ధపతాకంబు భుజము కెగువ
రెండుకరములఁ బట్టిన మొందుగాను
గార్తికేయునిహస్త మై ఘనత కెక్కు—
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 52

మన్మథహస్తలక్షణము

గీ. శిఖరమును వామకరమునఁ జెన్ను మీఱ
దనరుకటకాముఖంబును దక్షిణంపుఁ
గరమునను బట్ట మదనునికరము గ్రూర
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 53

---

1. ఈలక్షణమే సం. అభినయదర్పణమందును గలదు. 'వామేకరే త్రిశూలంచ, శిఖరం దక్షిణే కరే । ఊర్ధ్వం గతే షణ్ముఖస్య కర ఇత్యుచ్యతే బుధైః" (590 శ్లో).

ఇంద్రహస్తలక్షణము

గీ. అరయఁ ద్రిపతాకములు రెండుఁ గరములందు
ముందు వెనుకగఁ బట్టిన నింద్రుఁ డగును
సరసగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 54

అగ్నిహస్తలక్షణము

గీ. అలరుత్రిపతాక దక్షిణహస్తమునను
గరిమ లాంగూలమును వామకరమునందు
బట్ట నది యగ్నిహస్త మై పరఁగుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 55

యమహస్తలక్షణము

గీ. వామపార్శ్వనఁ బాశ మావగను బట్టి
దక్షిణకరంబునను సూచి దనరియున్న
వెలయు యమహస్త మై చాల వేడ్కఁ దనరు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 56

నైరృతిహస్తలక్షణము

గీ. అలపతాకంబు దక్షిణహస్తమునను
నెలమిగాఁ బద్మకోశంబు నెలమి వామ
కరమునను బట్ట నైరృతి ఘనత కెక్కు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 57

వరుణహస్తలక్షణము

గీ. ఒనర సపతాకములు గరయుగమునందుఁ
బట్టి శిఖరంబు మఱియును బట్టి చూపఁ
జెలఁగి వారుణహస్త మై వెలయుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 58

వాయుహస్తలక్షణము

గీ. అర్ధచంద్రంబు దక్షిణహస్తమునను
నెనయ నర్ధపతాకంబు నెలమి వామ
హస్తమునఁ బట్టఁగా వాయుహస్త మగును
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 59

కుబేరహస్తలక్షణము

గీ. దక్షిణకరంబునఁ ముష్టి దనరుచుండ
వైపుగను బద్మకోశంబు వామహస్త
మునను బట్టిన ధనదుఁడై ఘనత కెక్కు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 60

[1] ఈశానహస్తలక్షణము

చ. మొనసిన శంఖహస్తమును ముందఱఁ బట్టుక వామపార్శ్వమున్
ఘనత్రిపతాకహస్తమును గట్టిగ దక్షిణహస్తమందునం
బనివడ వామహస్తమున బాగుగ నామృగశీర్షహస్తము
న్నెనయఁగఁ బట్టి చూపినను నీశ్వరహస్తము రంగనాయకా! 61

—: దశావతారహస్తలక్షణములు :—

మత్స్యావతారహస్తలక్షణము

గీ. ఎలమి మత్స్యకరమువట్టి చెలువు మీఱఁ
బూని త్రిపతాకములు రెండు భుజములందు
జాఱఁబట్టిన మత్స్యావతార మౌను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 62

కూర్మావతారహస్తలక్షణము

గీ. మెఱయఁగాఁ గూర్మహస్తంబు మేల్మిఁ బట్టి
పొదవి త్రిపతాకములు రెండు భుజములందు
జాఱఁబట్టినఁ గూర్మావతార మౌను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 63

1. సం. అభి. దర్పణమందు దిక్పాలురఁ జెప్పుసందర్భమున నిది వదలఁబడినది.

వరాహావతారహస్తలక్షణము

చ. ఎనయు వరాహహస్తమును నింపుగఁ బట్టుక వేడ్క మీఱఁగా
ఘనముగ నర్ధచంద్రములు గట్టిగ నాకటియందు మిక్కిలిన్
బనుపడ రెండుచేతులను బట్ట నదే [1] వరహావతార మా
వనజదళాయతాక్ష! విను వైపుగఁ గస్తురిరంగనాయకా! 64

నరసింహావతారహస్తలక్షణము

గీ. సింహముఖహస్తమును జూపి చెలువు మీఱఁ
బరఁగఁ ద్రిపతాకములు రెండుఁ బట్టియున్నఁ
బొనర నరహరియవతారమునకుఁ జెల్లు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 65

వామనావతారలక్షణము

ఉ. వామకరంబు ముష్టిఁ గొని వైపుగ ఛత్రముఁ జూపఁ బట్టుచున్
వేమఱు దక్షిణంబునను వేడ్కఁ గ్రిందికి ముష్టిఁ జూపుటల్
ప్రేమను వామనుం డగుచుఁ బెంపు వహించును ధాత్రిలోన నో
సామజపాల! దైత్యరిపుఖండన! కస్తురిరంగనాయకా! 66

పరశురామావతారహస్తలక్షణము

గీ. గరిమ నదె వామకరమును గటిని నుంచి
దక్షిణకరంబు నర్ధపతాకమునను
బట్ట భృగురాముఁ డనుఖ్యాతిఁ బరఁగుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 67

శ్రీరామావతారహస్తలక్షణము

గీ. శిఖరమును వామకరమునఁ జెలువు మీఱ
నలకపిత్థము దక్షిణహస్తమునను
నెనసి పట్టిన శ్రీరాముఁ డనఁగఁ బరఁగు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 68

---

1. వరాహావతార మనుటయే సాధువు.

బలరామావతారహస్తలక్షణము

క. కుడిచేతను సపతాకము
నెడమకరంబునను ముష్టి యొనయఁగఁ బట్టం
బుడమిని బలరాముం డయి
గడిదేఱును జగతిలోనఁ గస్తురిరంగా! 69

కృష్ణావతారహస్త[1](లక్షణము?)

గీ. ఘనత మీఱఁగ మఱి వేణుగానమునను
జూపఁ గృష్ణావతార మై సొబగు మీఱు
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 70

కల్క్యవతారహస్తలక్షణము

గీ. వెలయ సపతాకమును నొత్త గిలనుబట్టి
యిరుకరంబులఁ ద్రిపతాక మొనయఁ బట్టఁ
జెలఁగి కల్క్యవతార మై చెలువు మీఱు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 71

సూర్యహస్తలక్షణము

గీ. పరఁగ నదె సూచిహస్తంబు బాగు మీఱ
నిరుకరంబుల భుజముల కెగువఁ బట్ట
ధరను మార్తండహస్తంబు మెఱయుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 72

చంద్రహస్తలక్షణము

గీ. కూర్మి వామంబునను బద్మకోశ మలర
మొనసి కుడిచేత మఱి సింహముఖము బట్ట
ధర సుధాకరహస్త మై దనరుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 73

---

1. "మృగశీర్షేతు హస్తాభ్యామన్యోన్యాభిముఖీకృతే । అంసోప కంఠే కృష్ణస్య హస్తఇత్యభిధీయతే." సం. అభి.

బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్రాది జాతులకు భావలక్షణము

క. ఎలమిని బ్రహ్మక్షత్రియ
సలలిత సద్వైశ్యశూద్రజాతులు దెలియం
బలుమఱు భావము దెల్పెదఁ
గలుషాపహా ! దనుజభంగ ! కస్తురిరంగా ! 74

బ్రాహ్మణహస్తలక్షణము

క. ఒగిఁ గరయుగశిఖరంబులు
సొగసుగ నటు వట్టి యజ్ఞసూత్రముఁ జూపన్
నెగడిన బ్రాహ్మణహస్తము
ఖగవాహన ! దనుజభంగ ! గస్తురిరంగా ! 75

క్షత్రియహస్తలక్షణము

గీ. చేరి వామకరంబున శిఖర ముంచి
యలపతాకంబు దక్షిణహస్తమందుఁ
బట్ట క్షత్రియహస్త మై పరఁగుచుండు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 76

వైశ్యహస్తలక్షణము

గీ. మెఱయ హంసాస్యమును వామకరమునందుఁ
దనర సందర్శహస్తంబు దక్షిణంపుఁ
గరమునను బట్ట వైశ్యుఁ డై ఘనత కెక్కు—
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 77

శూద్రహస్తలక్షణము

క. అల వామంబున శిఖరము
మెలఁగఁగఁ గుడిచేతఁ బట్ట మృగశీర్షమునుం
దెలివొందు శూద్రహస్తము
గలుషాపహా ! దనుజభంగ ! కస్తురిరంగా ! 78

బాంధవహస్తలక్షణము

చ. నిరతము దంపతుల్ మఱియు నిక్కము భార్యకుఁ దల్లితండ్రికిన్
న్నిరవుగ మామ యల్లునికి నింపుగ బావకుఁ దోడికోడలున్
సరగను నన్నదమ్ములకు సౌతికిఁ గోడలి కింకఁ బుత్త్రికం
బరఁగను నత్త పిన్నిటికి భావముఁ దెల్పెద రంగనాయకా! 79

దంపతిహస్తలక్షణము

క. కుడిచేతను మృగశీర్షము
నిడి శిఖరము నెడమచేత నేపుగఁ బట్టం
దడయక దంపతిహస్తము
గడువడి శోభిల్లుచుండుఁ గస్తురిరంగా! 80

భార్యహస్తలక్షణము

ఉ. వామకరంబునందు మఱి వారిజలోచన! హంసహస్తమున్
వేమఱుఁ బట్టి కంఠమున వేడ్కగ దక్షిణహస్తమందునన్
సామిగ సందశంబు నిడి సారెకు నాభికిఁ జాఁచి పట్టినం
బ్రేమను భార్యహస్త మది యింపుగఁ గస్తురిరంగనాయకా! 81

మాతృహస్తలక్షణము

చ. హరిహరి! యర్ధచంద్రమును నంతట వామకరంబునందునం
గరిమను బట్టి కుక్షి నిడి గట్టిగ నాకుడిచేత సందశం
బిరవుగఁ బట్టి చుట్టి మఱి యింపుగ నాభిని జాఁచఁబట్టినన్
వరుసగ మాతృహస్త మగు వైపుగఁ గస్తురిరంగనాయకా! 82

పితృహస్తలక్షణము

క. మును మాతృహస్తమందున
ననువగు శిఖరంబు దక్షిణంబునయందుం
బనువడఁ బట్టిన నది మఱి
ఘనముగఁ బితృహస్త మగును గస్తురిరంగా! 83

మామగారిహస్తలక్షణము

క. అలభార్యహస్తమందునఁ
జెలువుగ దక్షిణకరాన శిఖరము వట్ట
న్నిలమామహస్త మగు నది
కలుషాపహా! దనుజభంగ! కస్తురిరంగా! 84

అల్లునిహస్తలక్షణము

చ. పరఁగను బద్మకోశమును బట్టుక వామకరంబునందునన్
మెరయఁగ దక్షిణంబునను మేల్మిని నాశిఖరంబుఁ బట్టినన్
సరసిజనేత్ర చెల్లు నది సారెకు నల్లునిహస్త మంచు నో
మురహరి! వాసుదేవ! యఘమోచన! కస్తురిరంగనాయకా! 85

బావగారిహస్తలక్షణము

గీ. మఱియు శిఖరంబునందు వామకర ముంచి
మొనసి కుడిచేతఁ గర్తరీముఖముఁ బట్టఁ
బరఁగ నలబావహస్తమై ఫరిఢవిల్లు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 86

తోడికోడలిహస్తలక్షణము

చ. తగవుగ సర్పశీర్షమును దక్షిణహస్తము సాఁచి పట్టుచు
న్నొగడినవామహస్తమున నేర్పున నాశిఖరంబుఁ బట్టినం
బొగడఁగఁ దోడికోడలికిఁ బొంకముగా మఱి చెల్లు హస్త మో
నగధర! వాసుదేవ! యదునందన! కస్తురిరంగనాయకా! 87

అన్నహస్తలక్షణము

గీ. మెరయు శిఖరంబు నావామకరమునందుఁ
దనర సర్పశీర్షంబు దక్షిణఁపు
హస్తమునఁ బట్ట నన్నకు నగును జుమ్మి
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 88

తమ్మునిహస్తలక్షణము

గీ. అన్నహస్తంబునందును జెన్ను మీఱ
దక్షిణకరంబునను త్రిపతాక మమర
నరసి పట్టినఁ దమ్మునిహస్త మగును
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 89

సవతిహస్తలక్షణము

గీ. పాశహస్తంబు ముందుగాఁ బట్టి చూపి
మొనసి కుడిచేతఁ గర్తరీముఖము బట్ట
సవతిహస్తం బ దందురు జగతిలోన
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 90

కోడలిహస్తలక్షణము

క. వామకరంబున శిఖరము
దామోదర! హంసకరము దక్షిణపాణిం
బ్రేమను బట్టినఁ గోడలు
కాముని గన్నయ్య! వినుము! కస్తురిరంగా! 91

పుత్రహస్తలక్షణము

క. కుడిచేత సందశంబును
గడుపున జాఱంగఁ బట్టి గరిమను శిఖరం
బెడమకరంబునఁ బట్టినఁ
గడువడి బుత్రాఖ్యకరము గస్తురిరంగా! 92

అత్తగారిహస్తలక్షణము

గీ. అరయ మృగశీర్షమున వామకరముఁ జూపి
పద్మకోశముఁ గుడిచేతఁ బట్టియున్న
మేలిమిని నత్తహస్త మై మెలఁగుచుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 93

పెనిమిటిహస్తలక్షణము

గీ. ఉభయకరముల హంసాస్య మొనర గళము
నందుఁ బట్టుక, దక్షిణహస్తమందు
శిఖరమును జూప మగనికె చెల్లు ధరను
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 94

ఉదయాస్తమయమధ్యాహ్నములకు హస్తలక్షణము

గీ. కోరి యుదయంబునకుఁ బద్మకోశ మొప్పు
నస్తమయమునకు ముకుళహస్త మెనయుఁ
బరఁగ మధ్యాహ్నమున కంచకరముఁ జెల్లు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 95

షడృతువులకుహస్తలక్షణము

సీ. సరవి మీఱఁగను వసంతకాలమునకు
ననువుగా లాంగూలహస్త మొప్పు
వాలాయమున గ్రీష్మకాలంబునకు నదె
మృగశీర్షహస్తంబు మేలు దనరు
వర్షకాలమునకు వైపుగా మఱి చూడ
సందంశహస్తంబు పొందియుండు
తగవు మీఱఁగ శరత్కాలమునకు నింక
శుకతుండహస్తంబు సొంపు మీఱు

గీ. సలరు హేమంతమునకును హంసకరము
పరఁగ శిశిరంబునకు నొప్పుఁ బద్మకరము
నిట్లు షడృతుభావంబు లెనసియుండు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 96

నవరసహస్తలక్షణము

సీ. శృంగారమునకును జెల్లుఁ బద్మకరంబు,
నగువీరరసమున కర్ధచంద్ర
కరము, నాకరుణకు ఘనముకుళకరంబు
నలరు లాంగూలము నద్భుతమునకు

హాస్యరసానకు హంసాస్య మొనయును
జేరి భయానకు శిఖర మొప్పు
రహి మీఱ బీభత్సరసమునకుం జూడ
మఱి త్రిపతాకంబు మెఱయుచుండు

గీ. తొలఁగ రౌద్రమునకు శుకతుండకరము
పరఁగ నుత్సాహమునకును బద్మకరము
పరనగుణహార ! శ్రీరంగపురవిహార !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 97

నవరత్నహస్తలక్షణము

సీ. వజ్రంబునకు మఱి వైడూర్యమునకును
సింహముఖకరంబు చెన్ను మీఱుఁ
బద్మరాగానకుఁ బరఁగ నీలానకు
సందశహస్తంబు పొందియుండు
గరిమను గోమేధికంబునకుం జూడ
నర్ధపతాకంబు నలరుచుండుఁ
బొందుగా మాణిక్యపుష్యరాగంబుల
కనువుగా లాంగూలహస్త మొప్పుఁ

గీ. సరఁగఁ బచ్చకుఁ జతురహస్తంబు నలరు
మెఱయు ముత్యంబునకు హంసకరముఁ జెల్లుఁ
దనరఁ బగడంబునకుఁ ద్రిపతాక మెనయు
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 98

చంద్రకాంత సూర్యకాంతిహస్తలక్షణము

గీ. చంద్రకాంతంబునకు నర్ధచంద్రకరము
భానుకాంతంబునకు నలపద్మకోశ
హస్తమును జెల్లు ధరలోన నంబుజాక్ష !
రాక్షసవిరామ ! కస్తురిరంగధామ ! 99

[1] నవలోహహస్తలక్షణము

సీ. చెలఁగు స్వర్ణానకుఁ జతురహస్తంబును
నదె కుందనమునకు హంసకరము
వలరజితంబున కర్ధపతాకంబుఁ
గంచుకు సింహముఖంబుఁ దనరుఁ
దామ్రమునకుఁ ద్రిపతాకహస్తంబును
నాయిత్తడికి ముకుళాఖ్య మొప్పు
దగరంబునకు నపతాకము మఱిసెల్లు
నలయినుముకు ముష్టిహస్త మలరుఁ

గీ. గరఁగుటకుఁ బద్మకోశంబు గరిమ మీఱుఁ
బేర్మి నిల సుత్తె వట్టఁ గపిత్థకరముఁ
గంబు లీడ్వను గటకాముఖంబుఁ దనరు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 100

సప్తస్వరహస్తలక్షణము

సీ. సరవిని షడ్జమస్వరమునకుం జూడ
ననువుగాను మయూరహస్త మొప్పుఁ
బరఁగను వలఋషభస్వరంబునకును
సింహముఖకరంబు చెన్ను మీఱు
సారసనేత్ర! గాంధారస్వరానకు
మృగశీర్షహస్తంబు మెలఁగుచుండు
మఱియును మధ్యమస్వరమునకుఁ బద్మ
కోశహస్తంబు సెల్లును గువలయేశ!

గీ. పేర్మిఁ బంచమమునకుఁ గపిత్థ మలరు
దైవతస్వరమునకుఁ బతాక మొనరుఁ
మొగి నిషాదంబునకు సింహముఖముఁ దనరు
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 101

1. అష్టలోహములతో హస్తలక్షణము చెప్పఁబడిది. ఇందు బంగారు, అపరంజి వేఱువేఱుగా గ్రహింపఁబడినవి. సీసము వదలఁబడినది.

సప్తవారహస్తలక్షణము

సీ. భానువారమునకుఁ బద్మకరంబును
నిందువారమున కర్ధేందుకరము
నలభౌమవారాన కాత్రిపతాకంబు
సౌమ్యవారానకు సందశంబు
దనరఁగ గురువారమునకును శిఖరంబు
వరపతాకము భృగువారమునకు
మఱి ముష్టిహస్తంబు మందవారమునకుఁ
జెలు వొంది మిగులను జెన్నుమీఱు

గీ. సప్తవారములకును హస్తంబు లివియె
భావ మలరఁగఁ దెల్పితిఁ బంకజాక్ష!
సరసగుణహార! శ్రీరంగపురవిహార!
రాక్షసవిరామ! కస్తురిరంగధామ! 102

మత్తకోకిల

శ్రీరమారమణీ మనోహర! చిత్తజాంతకవందితా!
వారిజాసనసేవ్యపద్ద్వయ! వాంఛితార్థఫలప్రదా!
నారదస్తుతిపాత్ర! శ్రీయదునందనా! భవఖండనా!
సారసాక్ష! విభూ! శుభంకర! సత్కృపానిధి! కేశవా! 103

గద్య

ఇది, శ్రీవాసుదేవ కరుణాకటాక్ష వీక్షణాకలితాశృంగారరసప్రధాన సంగీత సాహిత్య భరతశాస్త్రవిద్యాపారంగత శ్రీమద్యాజ్ఞవల్క్యాచార్య పదారవింద మకరందబిందుసందోహపాన తుందిల మిళిందీభూతనిజాంతరంగ శ్రీమృత్యుంజయార్య పుత్ర కాశ్యపగోత్రపవిత్ర సుజనవిధేయ లింగముగుంట మాతృభూతనామధేయ ప్రణీతం బయినయభినయదర్పణం బను మహాప్రబంధంబునందు సంయుతంబును, దేవతాహస్తంబును, బ్రహ్మక్షత్రియవిట్శూద్రహస్తంబును, ఋతుహస్తంబును, నవరస నవరత్న నవలోహహస్తంబును, సప్తస్వర సప్తవార హస్తంబును ననుసర్వం బును దృతీయాశ్వాసము.

సంపూర్ణము

PRINTED AT
SOLAR WORKS,
12, Thambu Chetty Street, Madras.